Follow: @ANNTELUGU

14-05-2025

ANN తెలుగు

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 161 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## తళుక్కుమన్న చార్మినార్

### పాతబస్తీలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందడి

- అరబ్బీ మార్ఫా వాయిద్యాలతో స్వాగతం
- సొగసైన కట్టడంను చూసి ముగ్ధులైన భామలు
- లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు
- అనంతరం చౌముల్లా ప్యాలెస్‌లో విందు
- హాజరైన సీఎం కుటుంబ సభ్యులు, పలువురు మంత్రులు, యాక్టర్స్
- నేడు వరంగల్‌కు మిస్ వరల్డ్ పోటీదారులు



03

టాప్ న్యూస్

### సైనిక్ స్కూళ్లలో న్యాయమేది?

- విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం
- ఏపీ సైనిక్ స్కూళ్లలో తెలంగాణ వారికి అవకాశం కల్పించాలి
- దేశంలోని పలు రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్‌లు ఉన్నాయి
- తెలంగాణలో లేకపోవడం విద్యార్థుల అభ్యున్నతికి విఘాతం
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ తక్షణమే దీనిపై జోక్యం చేసుకోవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



03

### రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు

- సంక్షేమం అంటేనే ఇందిరమ్మ రాజ్యం
- ప్రతి పేదవానికి 5 లక్షలతో ఇండ్లు నిర్మిస్తున్నాం
- త్వరలో మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం
- ఇందిరమ్మ ఇండ్లు దేశ చరిత్రలోనే రికార్డుగా నిలబోతుంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



03

### సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించం

- ఆదివాసీల హక్కులను బీజేపీ కాలరాస్తుంది
- కాంగ్రెస్ ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతుంది
- రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క



02



### ఆర్టీసి ఎండీ సజ్జనార్‌కు కీలక బాధ్యతలు?

**భారీగా ఐపీఎస్‌ల బదిలీలపై సీఎం కసరత్తు**

వివరాలు 2లో



### సూర్యాపేట డీఎస్పీ పార్థ సారథి ఇంట్లో ఏసీబీ సోదాలు

- ఇంట్లో సోదాలు చేస్తున్న అధికారులు విస్తుపోయే విధంగా లభ్యమైన వస్తువులు.
- డిఎస్పీ ఇంట్లో అక్రమంగా 25లైవ్ బుల్లెట్స్, 65యూస్ చేసిన బుల్లెట్ క్యాప్స్...
- హయత్ నగర్ పీఎస్ లో డీఎస్పి ఫిర్యాదుతో కేసు నమోదు...
- అక్రమ బుల్లెట్స్ పై దర్యాప్తు ముమ్మరం చేసిన హయత్ నగర్ పోలీసులు

వివరాలు 2లో

### కాలుష్య భూతంపై వారుణాస్త్రం!

**ఢిల్లీలో రూ.3 కోట్లతో మేఘమథనం**

వివరాలు 7లో

### ఆ ముచ్చటే ఉండదు

ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, గ్రేటర్ లో తమకు ఉన్న పట్టు కలిసి వస్తుందని బీఆర్ఎస్ లెక్కలు వేసుకుంటోంది. కాంగ్రెస్ మాత్రం బైపోల్స్ ఎందుకు వస్తాయంటోంది. అయితే లీగల్ అంశాలతో పాటు స్పీకర్‌కు ఉన్న అధికారాలను బేస్ చేసుకుని ఉప ఎన్నికలు రావని రేవంత్ సర్కార్ ధీమాగా ఉంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలించిన కాంగ్రెస్ పెద్దలు.. బై ఎలక్షన్స్ అన్న ముచ్చటే ఉండదని భావిస్తున్నారు. ఒకవేళ వచ్చినా సికింద్రాబాద్ కంటోన్మెంట్ రిజల్టే రిపీట్ అవుతుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఆ ఒక్కటే.. పక్కా?

## బైపోల్ పై ఆశల పల్లకి

- ఖైరతాబాద్ కు ఖాయమని ప్రతిపక్షాల అంచనా
- సుప్రీం తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ
- మే 20 తర్వాత తేలిపోతుందని లెక్కలు
- అవకాశం లేదు.. వస్తే సిద్ధమంటున్న అధికారపక్షం

“ సుప్రీంకోర్టు తీర్పే లేటు. ఏ క్షణంలోనైనా ఉప ఎన్నికలు రావొచ్చు. గత ఏడాదికాలంగా అంచెలంచెలుగా న్యాయస్థానం చుట్టూ తిరుగుతున్న ఎమ్మెల్యేల అనర్హత అంశం ఇష్యూ.. క్లైమాక్స్‌కు చేరింది. సుప్రీంకోర్టు లేటెస్ట్ కామెంట్స్‌తో ఉపఎన్నికలపై టెన్షన్ నెలకొంది. అయితే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటంపై నమ్మకం లేకున్నా, ఒక్క ఖైరతాబాద్ కు మాత్రం ఉప ఎన్నిక పక్కాగా వస్తుందని గులాబీపార్టీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. హైదరాబాద్ సిటీ నడిబొడ్డులో.. ఉప ఎన్నికల నగారా మోగడం ఖాయమని ప్రతిపక్ష పార్టీలు హడావుడి చేస్తుండగా, ఇప్పటికే ఉప ఎన్నికల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు.

- మహా, హైదరాబాద్,

వివరాలు 2లో

# హరీశ్ వర్సెస్ ఉత్తమ్

## ధాన్యం కొనుగోళ్లపై ఇద్దరి మధ్య సంవాదం

- ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలమైందన్న హరీశ్ రావు
- కొనుగోళ్లు వదిలి అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారని విమర్శలు
- సన్న వడ్లకు బోనస్ రూ. 512 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని కామెంట్స్
- రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి ఉత్తమ్ ప్రగల్భాలు పలికారని వ్యాఖ్య
- హరీశ్ లెక్కలు చూసి మాట్లాడితే మంచిదంటూ మంత్రి ఉత్తమ్ కౌంటర్
- ఇప్పటి వరకు కొనుగోళ్లు 65 శాతం పూర్తి చేశామని ఉత్తమ్ లెక్కలు
- ఈసారి 1,067 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని వెల్లడి
- ప్రతి విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచన




**హైదరాబాద్, మహా:** ధాన్యం కొనుగోళ్లను వదిలేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటరిచ్చారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్ల లెక్కలను విడుదల చేశారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు ఎక్స్ వేదికగా గుర్తు చేశారు. 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ప్రతి విషయంలో తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హరీశ్‌కు ఉత్తమ్ హితవు పలికారు. ఒకసారి హరీశ్ లెక్కలు చూసి మాట్లాడితే మంచిదని సూచించారు. మొదటగా మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. ధాన్యం అమ్ముకోవడానికి రైతులు యుద్ధం చేస్తుంటే.. రేవంత్ మాత్రం అందాల పోటీల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు.

మిగతా 2లో

# ఘుర్ మే ఘుస్కే మారెంగే

## భారత్ వైపు కన్నెత్తి చూస్తే విధ్వంసమే

- భారత సైన్యం పాక్ సైన్యాన్ని మట్టి కరిపించింది
- సిందూరం తుడిచినవారి నట్టింటికి వెళ్లి నాశనం చేశాం
- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి
- ఈ భూమి నుంచి వీర సైనికుల అందరికీ సెల్యూట్ చేస్తున్నా: మోదీ
- పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన ప్రధాని



**మహా:** ఉగ్రవాదులను హతమార్చడానికి తాము వారి ఇళ్లల్లోకి సైతం అడుగుపెట్టడానికి వెనుకాడబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం హెచ్చరించారు. పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని మోదీ మంగళవారం సందర్శించారు. అక్కడ ప్రసంగిస్తూ పాకిస్తాన్‌కు, ఉగ్రవాదులకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ‘ఇళ్లల్లోకి దూరి మరీ చంపేస్తాం’ అని మరోసారి హెచ్చరించారు. రెండు రోజుల క్రితం అమెరికా మధ్యవర్తిత్వంలో భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

మిగతా 2లో

# చెంచులకు ఇందిరమ్మ ఇండ్లు

## దాదాపు 10 వేల కుటుంబాలను గుర్తించాం

- బలహీన వర్గాల కలను నెరవేర్చబోతున్నాం
- వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయం
- ఆ నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్, మహా:**

రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లకు 20 శాతం ఇండ్లను బఫర్ కింద పెడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తరతరాలుగా సొంత ఇండ్లకు నోచుకోని ఆదిమ గిరిజన తెగలలోకి అతి బలహీన వర్గమైన చెంచుల సొంతింటి కలను నెరవేర్చబోతున్నట్లు మంత్రి శుభవార్త అందించారు.

మిగతా 2లో



# లంచాల్లో జీ-వన్

- 70 లక్షలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కయిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు
- ఐఆర్ఎస్ అధికారికి రాజకీయ వ్యామోహం
- లంచాలమేతలో నెంబర్ వన్‌గా జీవన్ లాల్ కు పేరు
- వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కుమారుడు జీవన్ లాల్
- అక్రమార్జనలో.. బెదిరింపుల్లో జీ-వన్



**ఖమ్మం, మహా:**

ఐఆర్ఎస్ అధికారి, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేత , మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కుమారుడు జీవన్ లాల్ భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డ అడ్డంగా బుక్కయిన వ్యవహారం ఖమ్మం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

మిగతా 2లో

# ఆ ఒక్కటే పక్కా?

**హైదరాబాద్, మహా**

సుప్రీంకోర్టు తీర్పే లేటు. ఏ క్షణంలోనైనా ఉప ఎన్నికలు రావొచ్చు. గత ఏడాదికాలంగా అంచెలంచెలుగా న్యాయస్థానం చుట్టూ తిరుగుతున్న ఎమ్మెల్యేల అనర్హత అంశం ఇష్యూ.. క్లైమాక్స్‌కు చేరింది. సుప్రీంకోర్టు లేటెస్ట్ కామెంట్స్‌తో ఉపఎన్నికలపై టెన్షన్ నెలకొంది. అయితే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడటంపై నమ్మకం లేకున్నా, ఒక్క ఖైరతాబాద్ కు మాత్రం ఉప ఎన్నిక పక్కాగా వస్తుందని గులాబీపార్టీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. హైదరాబాద్ సిటీ నడిబొడ్డులో.. ఉప ఎన్నికల నగారా మోగడం ఖాయమని ప్రతిపక్ష పార్టీలు హడావుడి చేస్తుండగా, ఇప్పటికే ఉప ఎన్నికల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు. స్పీకర్ పరిధిలోని అధికారాలను మరో వ్యవస్థ ప్రభావితం చేయకపోవచ్చన్న అంచనాలో ఎమ్మెల్యేలున్నా, ఇటీవల సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన సంచలన వ్యాఖ్యలు, ఆ తర్వాత కూడా చీఫ్‌గా బాధ్యతలు స్వీకరిస్తుండడంతో అంత తేలికగా వ్యవహారం ఉండదన్న చర్చ ఉన్నతస్థాయి వర్గాల్లో జరుగుతోంది. చట్ట ప్రకారం స్పీకర్ నిర్ణయాధికారానికి కాల పరిమితి లేదు. అందుకే ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెడుతూ వస్తున్నారు స్పీకర్. అయితే గతంలో సుప్రీంకోర్టు జోక్యంతో చాలా రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే రిపీట్ కాబోతోందా.. సుప్రీం ఆదేశిస్తే స్పీకర్ ఏం చేస్తారు అన్నదానిపై చర్చ జరుగుతోంది. ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు తీర్పులపై కొందరు ఎంపీలు పార్లమెంట్ ను మూసేస్తాం అంటూ తీవ్ర వ్యాఖ్యలకు దిగారు. అయినా సుప్రీం న్యాయస్థానాల ఔన్నత్యాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించాల్సిందేనని తేల్చిచెప్పింది.



### తీర్పు ఎలా వస్తుంది?

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి సుప్రీంకోర్టు విచారించింది. విచారణ ముగిసిన తర్వాత తీర్పును రిజర్వ్ చేసినట్లు ప్రకటించింది. ఈ కేసును పరిశీలించిన న్యాయమూర్తి గవాయ్ సిజెగా పదోన్నతి పొందారు. ఆయన బాధ్యతలు స్వీకరించాక.. తీర్పు రావాల్సి ఉంది. అయితే ఏదైనా ఈనెల 20కి అటు ఇటుగా తీర్పు రావచ్చన్న చర్చ రాజకీయవర్గాల్లో మొదలైంది. స్పీకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించే అవకాశం ఉందా.. అందుకు రాజ్యాంగం నిబంధనలు ఒప్పుకుంటాయా అన్నదే చర్చనీయాంశం అవుతోంది. నిర్ణీత సమయంలో అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానాలు ఆదేశించవచ్చా? లేదా? అన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి.

గతంలో మణిపూర్ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మహారాష్ట్ర ఎమ్మెల్యేల కేసులో మాత్రం అనర్హత పిటిషన్లపై స్పీకర్ లిమిటెడ్ సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించిందే తప్ప నిర్దిష్ట ఆదేశాలేమీ ఇవ్వలేదు.

మరో కేసులో అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే బాధ్యతలు స్పీకర్‌కు అప్పగించాలా? లేదా? అన్న విషయంపై పార్లమెంటే పునరాలోచించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలా వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు వేర్వేరు అభిప్రాయాలు, తీర్పులు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ఎమ్మెల్యేల కేసు విషయంలో ఎలాంటి ఆదేశాలు వెలువడుతాయోనన్న చర్చ సాగుతోంది.

### ఖైరతాబాదే ఎందుకు?

అయితే పదిలో ఖైరతాబాద్ ఒక లెక్క.. మిగతా తొమ్మిది మరో లెక్క అంటున్నారు రాజకీయపక్షాలు, న్యాయనిపుణులు. ఖైరతాబాద్ బిఆర్ఎస్ నుండి గెలిచిన దానం నాగేందర్ తర్వాత కాంగ్రెస్ లో చేరి ఎంపీగా కూడా పోటీచేశారు. దీంతో కారు గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండగానే, ఎంపీగా హస్తం గుర్తుపై పోటీచేసి ఉండడంతో ఎన్నికల సంఘం నివేదిక, పిటిషన్లు, విచారణ అన్నీ పరిశీలించి సంచలన తీర్పు ప్రకటిస్తే ఆశ్చర్యం లేదని, మిగతా వాటిపై మాత్రం విపక్షానికి పెద్దగా అంచనాలు లేవని చెబుతున్నారు. ఇందుకు చట్టంలో ఉన్న అనేక నిబంధనలు, రక్షణలు కారణంగా చెబుతున్నారు. ఈనెలలో తీర్పు వస్తుందా? వస్తే ఖైరతాబాద్ కు అందరూ అనుకుంటున్నట్లు బైపోల్ వస్తుందా? బైపోల్ వస్తే రాజకీయ సమీకరణలు ఎలా ఉంటాయి? అన్న చర్చలు జరుగుతున్నాయి. బైపోల్ వస్తే కాంగ్రెస్ నుండి మళ్ళీ దానం నాగేందర్ పోటీచేస్తారా? పార్టీ ఇన్ ఛార్జి విజయారెడ్డి, ముఖ్యమంత్రికి సన్నిహితుడిగా పేరున్న రోహిణ్ రెడ్డిల పరిస్థితి ఏంటి? అన్న చర్చ రాజకీయవర్గాల్లో ఉంది. బీఆర్ఎస్ నుండి పార్టీ ఇన్ ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డికి అవకాశం దక్కవచ్చని, ఇప్పటికే అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ ల ఆదేశాలతో గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు చెబుతున్నారు. బిజెపి నుండి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మరోమారు సై అంటున్నారు. అయితే నిజంగా బైపోల్ వస్తుందా.. ఇవన్నీ ఊహాగానాలేనా? అన్నది చూడాలి. అయితే ఈ ఏడాది ఖైరతాబాద్ ఉప ఎన్నిక జరగడం పక్కా అని గులాబీ పెద్దలు ప్రైవేట్ సంభాషణల్లో కూడా చెబుతుండడం ధీమాను స్పష్టం చేస్తోంది.



# హరీశ్ వర్సెస్ ఉత్తమ్

**(మొదటిపేజీ తరువాయి)**

సీఎం రేవంత్ అందాల పోటీల్లో బిజీగా ఉన్నారంటూ సెటైర్లు వేశారు. సీఎం రేవంత్ ధాన్యం రాశులు వదిలేసి అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారని చమత్కరించారు. రైతు సమస్యలపై సమీక్ష చేయడానికి సీఎం రేవంత్‌కు టైమ్ లేదని, రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని వ్యాఖ్యానించారు. వేలాదిమంది పోలీస్‌లను, ప్రభుత్వాధికారులను నియమించి అందాల పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు కోసం, ఆరుగాలం కష్టపడే రైతు కష్టం తీర్చడానికి ఈ సీఎంకు సమయం లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులపై ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదన్నారు. ధాన్యపు రాశులను గాలికి వదిలేసి, అందాల పోటీలతో అందాల రాశుల చుట్టూ ముఖ్యమంత్రి, ప్రభుత్వ యంత్రాంగం తిరుగుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రైతులను అరిగోస పెడుతోందని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నదని చెప్పారు.

### మంత్రి ఉత్తమ్ కౌంటర్..

ప్రతిరోజు అబద్ధాలను ప్రచారం చేస్తూ అవే నిజాలుగా ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం మానుకోవాలని హరీశ్ రావుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ధాన్యం కొనుగోలు విషయంలో తప్పు దోవ పట్టిస్తున్నారని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం నిరుపయోగంగా మారిన ఖరీఫ్, రబి సీజన్లను కలిపి ధాన్యం దిగుబడి 281 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. యాసంగిలో ఇప్పటికే 65 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని కిందటేడాది కంటే 44 శాతం అధికమన్నారు. గడిచిన రెండేళ్ల యాసంగి సీజన్‌తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగాయని వివరించారు. యాసంగి సీజన్‌లోనూ ధాన్యం దిగుబడి లో తెలంగాణ రికార్డు సాదించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ సీజన్‌లో 66.7 లక్షల ఎకరాలు సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని, ప్రస్తుత యాసంగి సీజన్‌లో 55 లక్షల ఎకరాల్లో సాగుచేస్తే 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవధిలోనే ఖరీఫ్, రబీ సీజన్‌లు కలిపి దిగుబడి అయ్యో మొత్తం కలిపి 280 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. 202324 యాసంగి తో పోల్చితే ఈ యాసంగిలో ప్రభుత్వం మంగళవారం సాయంత్రం వరకు కొనుగోలు చేసింది 23.48 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు 8,245 అని, గతేడాది కంటే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.58 లక్షల మంది రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు.

## ఘుర్ మే ఘుస్కే

# మారెంగే

### భారత్ వైపు కన్నెత్తి చూస్తే విధ్వంసమే

భారత సైన్యం పాక్ సైన్యాన్ని మట్టి కరిపించింది

సిందూరం తుడిచినవాని నట్టింటికి వెళ్లి నాశనం చేశాం

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

ఈ భూమి నుంచి వీర సైనికుల అందరికీ సెల్యూట్ చేస్తున్నా: మోదీ

పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన ప్రధాని



**(మొదటిపేజీ తరువాయి)**

'హమ్ ఘర్ మే ఘుస్ కర్ మారేంగే ఔర్ బచ్నే కా ఏక్ మౌకా తక్ నహీ దేంగే' (ఇంటింటికి వెళ్లి మరీ హతమారుస్తాం. వారు తప్పించుకునే అవకాశం కూడా ఇవ్వబోం) అని హెచ్చరించారు. "మేము గాడ్ ఫాదర్‌లు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ప్రభుత్వ మద్దతుదారుల మధ్య తేడాను గుర్తించము" అని అన్నారు. వారు తమకు ఉగ్రవాదులతో సమానమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు, వారి మద్దతుదారులకు శక్తివంతమైన హెచ్చరికగా ప్రధాని మోదీ పదేపదే 'ఘర్ మే ఘుస్కే మారెంగే' అనే పదబంధాన్ని ఉపయోగిస్తున్నారు. జాతీయ భద్రత, సీమాంతర ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వ దుందుడుకు వైఖరికి ఈ పదబంధం ప్రతీకగా మారింది. 2016 సర్జికల్ దాడుల నుంచి 2019 బాలాకోట్ వైమానిక దాడుల వరకు ప్రధాని మోదీ ఈ లైన్ ను ఉపయోగించారు. రెచ్చగొట్టినట్లయితే సరిహద్దులు దాటి కూడా భారత్ సాహసోపేతమైన, ముందస్తు చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోదని సంకేతాలు ఇచ్చారు. వైమానిక దళం, నౌకాదళం, సైన్యంలోని ధైర్యవంతులైన సైనికులకు ప్రధాని మోదీ సెల్యూట్ చేశారు.

### భారత్‌పై పన్నాగాలు పన్నితే..

ఈ మొత్తం ఆపరేషన్లో ప్రతి భారతీయుడు మీకు అండగా నిలిచారని ప్రధాని మోదీ అన్నారు. 'ప్రతి భారతీయుడి ప్రార్థనలు మీ అందరితోనే ఉన్నాయి... నేడు దేశంలోని ప్రతి పౌరుడు సైనికులకు, వారి కుటుంబాలకు రుణపడి ఉంటాడు. ఆపరేషన్ సిందూర్ సాధారణ సైనిక చర్య కాదు' అని ప్రధాని మోదీ అన్నారు. భారత్ వైపు కన్నెత్తి చూడటం వల్ల ఒకే ఒక్క ఫలితం ఉంటుందని, విధ్వంసం జరుగుతుందని ఉగ్రవాద నేతలకు అర్థమైందన్నారు. 'అమాయకుల రక్తం చిందిస్తే ఒకే ఒక్క ఫలితం ఉంటుంది... వినాశనం, మహా విధ్వంసం... పాక్ సైన్యం రక్షణలో ఉగ్రవాదులు కూర్చొని ఉన్నారు. భారత సైన్యం పాక్ సైన్యాన్ని మట్టి కరిపించింది' అని మోదీ అన్నారు. పొరుగు దేశం ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా భారత్ తగిన రీతిలో దీటుగా బదులిస్తుందని పాక్‌కు ప్రధాని మోదీ హెచ్చరికలు జారీ చేశారు. ఇది గౌతమ బుద్ధుడితోపాటు గురుగోవింద్ సింగ్ తిరుగాడిన నేల. శత్రువులు మన బలగాలకు సవాల్ విసిరామన్న సంగతి మర్చిపోయారు. మన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్.. పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి. భారత్‌పై పన్నాగాలు పన్నితే తమ విధ్వంసాన్ని కొనితెచ్చుకోవడమేనని ఉగ్రగురువులు గ్రహించారు. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. మన క్షిపణులు, డ్రోన్లు పాక్‌లో ఉన్న స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో ఢీకొన్నాయి. పాక్ విషయంలో మన లక్ష్మణ రేఖ చాలా స్పష్టంగా ఉంది. ఉగ్రదాడికి కచ్చితమైన బదులు ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ విషయంలో మ్యాన్ పవర్, మెషిన్ పవర్ మధ్య, త్రివిధ దళాల మధ్య సమన్వయం అద్భుతం. పాక్ ఎంత ప్రయత్నించినప్పటికీ.. మన వైమానిక స్థావరాలు, రక్షణ మౌలిక సదుపాయాలకు ఎలాంటి హాని కలిగించకుండా కాపాడుకున్నాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుంది. కానీ దాడి జరిగితే శత్రువును తుదముట్టిస్తుంది' అని మోదీ స్పష్టంగా హెచ్చరించారు.



ఆర్టీసి ఎండీ సజ్జనార్ కు

# కీలక బాధ్యతలు?

### భారీగా ఐపీఎస్ ల బదిలీలపై సీఎం కసరత్తు

**హైదరాబాద్, మహా:**

ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు కీలక బాధ్యతలను అప్పగించేదిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంటెలిజెన్స్ చీఫ్ లేదా అడిషనల్ డిజిగా నియమించవచ్చని పోలీసువర్గాల్లో చర్చ జరుగుతోంది. నూతన డిజిపి నియామకంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోలీసు బదిలీలు జరిగే అవకాశం ఉంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ గా ఉన్న డిఎస్ చౌహాన్ ను కూడా మార్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఐఎఎస్ ల బదిలీలు జరిగిన తరహాలో రాష్ట్రస్థాయి ఐపిఎస్ ల బదిలీలు పెద్ద ఎత్తున జరగనున్నట్లు తెలుస్తోంది. నెలాఖరునాటికి బదిలీలు ఉండవచ్చని చర్చ జరుగుతోంది.

## సూర్యాపేట డీఎస్పీ పార్థ సారథి

# ఇంట్లో ఏసీబీ సోదాలు

### ఇంట్లో సోదాలు చేస్తున్న అధికారులు

### విస్తుపోయే విధంగా లభ్యమైన వస్తువులు

డిఎస్పీ ఇంట్లో అక్రమంగా 25లైవ్ బుల్లెట్స్, 65యూస్ చేసిన బుల్లెట్ క్యాప్స్...

హయత్ నగర్ పీఎస్ లో డీఎస్పి ఫిర్యాదుతో కేసు నమోదు...

అక్రమ బుల్లెట్స్ పై దర్యాప్తు ముమ్మరం చేసిన హయత్ నగర్ పోలీసులు



**ఎల్బీనగర్,మహా:**

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.మంగళవారం హయత్ నగర్ లోని దత్తాత్రేయ నగర్ కాలనీలోని ఆయన నివాసంతో పాటు మరికొన్ని చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పార్థసారథి ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్,నగదు,బంగారం ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం.ఎలాంటి అర్హత లేకుండా స్కానింగ్స్ చేస్తున్న ఓ స్కానింగ్ నిర్వహకునిపై అధికారుల నుండి ఫిర్యాదు రాగా నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోకుండా నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసేందుకు డిఎస్పీ ,సీఐ లంచం డిమాండ్ చేయడంతో ఆ కేసులో ఉన్న నిందితుడి ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు దర్యాప్తు చేసి డీఎస్పి పార్థసారథి, సీఐ వీరరాఘవులుపై కేసు నమోదు చేసి వారి ఇండ్లలో దాడులు నిర్వహించారు.

### డిఎస్పీ ఇంట్లో బుల్లెట్స్ కలకలం...


ఏసీబీ కేసులో డీఎస్పీ పార్థసారథి ఇంట్లో తనికీ చేస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు షాక్ కు గురయ్యారు.సాధారణంగా ఆ స్థాయి అధికారి వద్ద డిపార్ట్మెంట్ రివాల్వర్ ఉంటుంది దానికి సంబంధించిన ఓ మ్యాగ్జిన్ ఉంటుంది.కానీ ఈ అధికారి ఇంట్లో అక్రమంగా ఉన్న 25 లైవ్ బుల్లెట్స్, 65 యూజ్ చేసిన బుల్లెట్స్ క్యాప్స్ ను ఏసీబీ అధికారులు గుర్తించారు.ఇంట్లో అక్రమంగా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారి మురళి హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు డీఎస్పీ పార్థసారథిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పార్థ సారథి ఇంట్లో దొరికిన బుల్లెట్లు ఎక్కడివి..? ఆయన ఇంట్లో ఎందుకు ఉన్నాయి..? యూజ్ చేసిన బుల్లెట్స్ ఎక్కడ యూజ్ చేసినవి అని..? వాటిని ఎక్కడ ఉపయోగించారు అనే కోణంలో పోలీసులు, ఏసీబీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.కాగా డీఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులు రూ.25 లక్షలు డిమాండ్ చేశారు. మొదటి విడతలో రూ.16 లక్షల చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బాధితుడి ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన అధికారులు డిఎస్పీ పార్థసారథి, సీఐ వీరరాఘవులను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.ఈ క్రమంలోనే వారి ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు.

# సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించం

### ఆదివాసీల హక్కులను బీజేపీ కాలరాస్తుంది

కాంగ్రెస్ ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతుంది

రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క





**జిన్నారం, మహా:** కుల సంప్రదాయాలను దెబ్బతీస్తే సహించేది లేదని జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీల మూడు రోజుల శిక్షణ ముగింపు మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్‌లో మంగళవారం నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అనాదిగా ఆదివాసులు కుల, సంప్రదాయ కట్టుబాట్లకు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ ఆదివాసుల హక్కుల కోసం పోరాడుతుందని, కాంగ్రెస్‌తోనే అన్ని సాధ్యమైతాయని ఆమె చెప్పారు. అనాదిగా ఆదివాసీలు అడవుల్లో ఉంటూ ఆచార కట్టుబాట్లతో మెలుగుతున్నారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తుందని, ఆర్ఎస్ఎస్ మనుధర్మాన్ని నమ్ముతుందని, ఆదివాసీలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నమ్ముతారని చెప్పారు. ఆదివాసీలను విద్యా, రాజకీయపరంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువస్తూ చైతన్య పరుస్తుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ జాతీయ కన్వీనర్ కొప్పు రాజు, ట్రై కార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, ప్రోగ్రాం ఇన్చార్జి రాణా ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# చెంచులకు ఇందిరమ్మ ఇండ్లు

### దాదాపు 10 వేల కుటుంబాలను గుర్తించాం

- బలహీన వర్గాల కలను నెరవేర్చబోతున్నాం
- వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయం
- ఆ నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన

**(మొదటిపేజీ తరువాయి)**



మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల అంశంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరునాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ల పరిధిలో సాచ్యురేషన్ పద్ధతిలో దాదాపు 10 వేల చెంచు కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో అనేక సూచనలు చేశారని, దీంతో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. అడవులను నమ్ముకుని జీవించే గిరిజనుల్లో చెంచులు ఒక జాతి అని, వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకుని జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమన్నారు. ఉట్నూరు ఐటీడీఏ పరిధిలో ఆసిఫాబాద్‌లో 3,551, బోథ్‌లో 695, ఖానాపూర్‌లో 1,802, సిర్పూర్‌లో 311, ఆదిలాబాద్‌లో 1430, బెల్లంపల్లిలో 326, భద్రాచలం ఐటీడీఏ పరిధి అశ్వరావుపేటలో 105, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్‌లో భాగంగా అచ్చంపేటలో 518, మహబూబ్‌నగర్‌లో 153, పరిగిలో 138, తాండూర్‌లో 184.. చొప్పున మొత్తం 9,395 ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, అయితే ఐటీడీఏ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు

## సంక్షేమం అంటేనే ఇందిరమ్మ రాజ్యం

ప్రతి పేదవానికి 5 లక్షలతో ఇండ్లు నిర్మిస్తున్నాం

త్వరలో మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం

ఇందిరమ్మ ఇండ్లు దేశ చరిత్రలోనే రికార్డుగా నిలబోతుంది

18న ఇందిరా గిరి జలసౌర వికాసం పథకాన్ని ప్రారంభిస్తాం

జూన్ 2న యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**మహబూబాబాద్, మహా:** ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకోస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు తీసుకురాబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ నెల 18న ఇందిరా గిరి జలసౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీనరసింహపురంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. గంధంపల్లిలో ఇందిరమ్మ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈ నెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటలోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపు సెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియా గాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు.

### మరో 30 వేల ఉద్యోగాలు..

ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, రూ. 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నామని, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించలేక పోయారని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షను విజయవంతంగా నిర్వహించామని, ఏడాదిన్నర కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు రూ. 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తామని వెల్లడించారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రూ. 13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందని, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# క్వాలిటీ విషయంలో రాజీపడొద్దు

## అధికారులకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

**హైదరాబాద్, మహా:** విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలల్లో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్‌లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సీఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయ కేంద్రాలు సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు.



రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్టీఐ)కు కొత్తగా నియమితులైన కమిషనర్లు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కమిషనర్లుగా తమను నియమించినందుకు వారంతా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. - మహా, హైదరాబాద్

# సైనిక్ స్కూళ్లలో న్యాయమేది?

## మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్రంలో నూతన సైనిక్ స్కూల్ నెలకొల్పే వరకు ఆంధ్రప్రదేశ్‌లోని సైనిక్ స్కూళ్లలో తెలంగాణ విద్యార్థులకు స్థానిక హోదా కల్పించాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు హాజరైన సుమారు 20 వేల మంది తెలంగాణ విద్యార్థులు నిరాశకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని గుర్తు చేస్తూ తెలంగాణలో కూడా వీలైనంత త్వరగా ఒక సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు ప్రత్యేకంగా సైనిక్ స్కూల్ లేకపోవడం వల్ల ఇక్కడి విద్యార్థులు అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. ఈ పరిస్థితి విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత, తెలంగాణ ప్రత్యేకంగా సైనిక్ స్కూల్ లేకపోవడం తెలంగాణ విద్యార్థులకు పెద్ద అడ్డంకిగా మారిందని, దీనివల్ల వారు అటు సైనిక్ స్కూల్ కాంపిటీషన్లలో పోటీ పడటానికి చాలా కష్టపడుతున్నారు. తెలంగాణలో ప్రత్యేకంగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడం కోసం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**కేంద్ర మంత్రులు జోక్యం చేసుకోవాలి..**

దేశంలోని పలు రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్‌లు ఉన్నా తెలంగాణలో ఇవి లేకపోవడం విద్యార్థుల అభ్యున్నతికి విఘాతం కలిగించే పరిస్థితిని సృష్టిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దాంతో విద్యార్థుల భవిష్యత్తుకు ఇది తీవ్ర మైనపు ప్రభావం చూపుతోందని, ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తక్షణమే జోక్యం చేసుకుని వీరికి న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ జోక్యంతో విద్యార్థుల ఆందోళనలు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థుల హక్కులను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు సహకరించాలని ఆయన తెలిపారు. ప్రస్తుత పరిస్థితి సంబంధించి, తెలంగాణ సర్కారు విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సైనిక్ స్కూల్ ప్రవేశం, విద్యార్థుల హక్కులపై పట్టుదలతో వ్యవహరించాలని, ఈ విషయంలో త్వరలోనే పెద్ద పరిష్కారం కనిపించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. భవిష్యత్తులో, తెలంగాణలో సైనిక్ స్కూల్‌లు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు మంచి అవకాశాలు అందించడం, దేశ సైనిక దళాలలో తెలంగాణ యువత ఉత్సాహంగా పాల్గొనడానికి మార్గాలు సృష్టించడం, అన్నిటికీ అవసరమైన పలుకుబడి కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.











# తళుక్కుమన్న చార్మినార్

## పాతబస్తీలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందడి

అరబ్బీ మార్ఫా వాయిద్యాలతో స్వాగతం

సొగసైన కట్టడంను చూసి మంత్ర ముగ్ధులైన అందాల భామలు

లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు.. అనంతరం చౌముల్లా ప్యాలెస్‌లో విందు

హాజరైన సీఎం కుటుంబ సభ్యులు, పలువురు మంత్రులు, యాక్టర్స్

నేడు వరంగల్‌కు మిస్ వరల్డ్ పోటీదారులు

**హైదరాబాద్, మహా:**

నగరంలో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మిస్ వరల్డ్ పోటీల ముద్దుగుమ్మలు మంగళవారం హైదరాబాద్ చారిత్రక ప్రాంతాల్లో సందడి చేశారు. చార్మినార్ సందర్శన 109 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌స్‌కు అద్భుతమైన మధురానుభూతులను మిగిల్చింది. ఐదు శతాబ్దాలుగా హైదరాబాద్ మధ్యన ఠీవీగా నిలబడి ఉన్న ఈ సొగసైన కట్టడంను చూసి సుందరాంగులు మంత్ర ముగ్ధులయ్యారు. సందర్శన కోసం చార్మినార్ వద్దకు పర్యాటక బస్సులతో చేరుకున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లకు అధికారులు రెడ్ కార్పెట్ స్వాగతం పలికారు. స్థానిక కళాకారులు వారికి సాంప్రదాయిక అరబ్బీ మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలికారు. మార్ఫా శబ్దాలతో మమేకం చేస్తున్నట్లుగా కొందరు కంటెస్టెంట్స్ ప్రత్యేక స్టెప్పులతో నృత్యం చేసి, స్థానిక సంస్కృతికి అనుకూలంగా తాము అనునయించారు. ఈ అందాల రాయబారులతో చార్మినార్ పరిసరాలు ఒక సరికొత్త శోభను పొందాయి. ప్రత్యేకంగా చార్మినార్ వద్ద ఫోటో షూట్ కు హాజరైన సుందరాంగులు, ఈ చారిత్రాత్మిక వేదిక నుండి ప్రజలకు అభివాదం చేస్తూ.. సంతోషాన్ని వ్యక్తం చేశారు. చార్మినార్ అందాలను ఈ అందగత్తెలు తమ చరవాణుల్లో ఫోటోలను తీసుకున్నారు. అనంతరం ప్రపంచ అందగత్తెలు చార్మినార్ ముందు నిర్వహించిన హెరిటేజ్ వాక్ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి తెలిపారు. సందర్శనలో భాగంగా, చార్మినార్ సమీపంలోని ప్రసిద్ధ చుడీ బజార్ (లాడ్ బజార్)లో కంటెస్టెంట్స్ గాజులు, ముత్యాల హారాలు ఇతర అలంకరణ వస్తువుల షాపింగ్ చేసి, స్థానిక హస్త కళల పట్ల ఆసక్తిని ప్రదర్శించారు. కొందరు కంటెస్టెంట్స్ గాజుల తయారీ ప్రక్రియను స్వయంగా పరిశీలించి, నిపుణులైన కారిగర్లు (కళాకారులు), శిల్పులకు ప్రశంసలు తెలిపారు. సందర్శనలో భాగంగా, చార్మినార్ సమీపంలోని ప్రసిద్ధ చుడీ బజార్ (లాడ్ బజార్)లో కంటెస్టెంట్స్ గాజులు, ముత్యాల హారాలు, ఇతర అలంకరణ వస్తువుల షాపింగ్ చేసి, స్థానిక హస్తకళల పట్ల ఆసక్తిని ప్రదర్శించారు.

### నేడు వరంగల్‌కు..

వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు నేడు చారిత్రక ఓరుగల్లు కోటను, హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని, ములుగు జిల్లాలోని చారిత్రక రామప్ప దేవాలయాన్ని సందర్శించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన పోటీదారులు రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను, చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తున్న క్రమంలో రేపు హన్మకొండ, వరంగల్, ములుగు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో హన్మకొండ, వరంగల్, ములుగు జిల్లాల కలెక్టర్లు పి ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర టీఎస్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా వీరి పర్యటన ఏర్పాట్లను చేయించారు.




### చౌముల్లా ప్యాలెస్‌లో విందు..

చౌముల్ల ప్యాలెస్‌లో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌స్‌కు విందు కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు చార్మినార్ చౌముల్లా ప్యాలెస్ ఇతర చారిత్రాత్మక నిర్మాణాలు, కట్టడాలపై అధికారులు వీడియో ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్యాలెస్‌కు మిస్ వరల్డ్ క్రిస్టినా పైజ్కోవా సైతం వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా చౌములా ప్యాలెస్‌కు వచ్చారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హీరో నాగార్జున, హీరోయిన్ శ్రీ లీల సైతం హాజరయ్యారు. చౌముల్ల ప్యాలెస్ లోపల మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించారు. ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలన చేశారు. నిజాం వంశస్థుల రాజ సింహాసనం, వారు వాడిన వస్తువులు, సైనిక సామాగ్రి, వంట సామాగ్రిని ఆసక్తిగా మిస్ వరల్డ్ ప్రతినిధులు గమనించారు. చౌముల్లా ప్యాలెస్ 300 సంవత్సరాల చరిత్రను, విశిష్టతను మిస్ వరల్డ్ ప్రతినిధులు తెలుసుకున్నారు. చౌముల్లా ప్యాలెస్‌లో పసందైన హైదరాబాదీ వంటకాలతో, రుచికరమైన విందును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు, ఆహుతులు ఆరగించారు. వంటకాలన్నీ చాలా బాగున్నాయని, ప్యాలెస్ సందర్శన కోసం చాలా మంచి ఏర్పాట్లు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

EDITORIAL సంపాదకీయం

# తెలంగాణలో మరో ప్రాంతీయ పార్టీ ఏర్పాటుకు సమయం ఆసన్నమైందా..?

బీఆర్ఎస్ గా పిలువబడుతున్న టీఆర్ ఎస్ పార్టీ ఏర్పడి 24 ఏండ్లు పూర్తి చేసుకుని ఇరవై ఐదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంలో ఆ పార్టీ కేసీఆర్ నేతృత్వంలో ఘనంగా రజతోత్సవ వేడుకలు జరుపుకుంది.. ఈ పాతికేళ్లలో కొన్ని ఏండ్లు ఉద్యమ పార్టీగా, మరి కొన్నేండ్లు అధికార పార్టీగా, ప్రస్తుతం ప్రతి పక్ష పార్టీగా కొనసాగుతోంది. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా గెలిచి రెండు సార్లు తెలంగాణలో అధికారాన్ని చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిపక్షానికి పరిమితం అయింది. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా కేసిఆర్ అసెంబ్లీకి వచ్చి తమ అనుభవంతో సూచనలు, సలహాలు ఇస్తూ రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పడాలంటూ సిఎం రేవంత్ రెడ్డి ఎన్ని సార్లు అసెంబ్లీ సాక్షిగా విజ్ఞప్తి చేసినా కేసీఆర్ ఫార్మ్ హౌస్ దాటి బయటకు లేదనే విమర్శల్ని అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నేపథ్యంలో, పార్టీ రజతోత్సవ సభ సందర్భంలో గులాబీ పార్టీ అధినేత, మాజీ సిఎం కేసిఆర్ ఏం సందేశం ఇవ్వబోతున్నారన్న ఆసక్తి సహజంగానే కార్యకర్తల్లో, ప్రజల్లో నెలకొని ఉంది.





- డాక్టర్.అశోక్ మంద
సామాజిక, రాజకీయ విశ్లేషకులు
9959046499

దాదాపు నెల రోజులుగా ఈ సభ కోసం ప్రచార ఆర్భాటాలు.. దీని కోసం వందల కోట్లు ఖర్చు. తెలంగాణలో ఉన్న ప్రతీ నియోజకవర్గం నుండి ఐదు వేల మంది జన సమీకరణే లక్ష్యంగా జరిగిన గులాబీ పార్టీ రజతోత్సవ సభ ఎట్టకేలకు విజయవంతం అయ్యిందని చెప్పవచ్చు. కానీ సభలో కేసిఆర్ వ్యవహరించిన తీరు పైనే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సభా వేదిక పై గతంలో కేసీఆర్ ఫోటోతో పాటు అమరుల స్థూపం,పార్టీ గుర్తు ఉండేది. ఇపుడు కేసీఆర్ తో పాటు కేటీఆర్ ఫోటో మాత్రమే సభావేదిక పైన ఉన్న ఫ్లెక్సీలో వేశారు.. ఇక్కడే కాదు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు.వివిధ పత్రికలకు, టీవీలకు ఇచ్చిన ప్రచార ప్రకటనల్లో కూడా హరీష్ రావు ఫోటోకు ప్రాధాన్యత లేకుండా చేశారనే చర్చ నడుస్తోంది.

2001 ఏప్రిల్ 27 న జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం మొదలుకుని నేటి రజతోత్సవం వరకు కేసీఆర్ వెన్నంటే హరీష్‌రావు ఉన్నారు. కేటీఆర్ 2009 లో సిరిసిల్ల నుండి మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచే సరికే హరీష్ రావుకి ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించి రెండు సార్లు పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా కీలక పాత్రను పోషించారు. అటువంటి హరీష్ రావుకు పార్టీలో సముచిత గౌరవం దక్కట్లేదనే ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా కేసిఆర్ రాజకీయ వ్యూహమా.. లేదా నిజంగానే హరీష్‌రావును పొమ్మనలేక పొగ పెడుతూ పార్టీ నుండి దూరం చేస్తున్నారా అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది. ఇలాంటి ఊహాగానాలు వచ్చినపుడల్లా హరీష్ రావు వాటిని ఖండిస్తూ తాను గులాబీ పార్టీలోనే కొనసాగుతానని ప్రకటించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఈ సభలో కేసీఆర్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్నకార్యక్రమాల మీద, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడేండ్ల తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని కార్యకర్తల్లో జోష్ నింపే ప్రయత్నం చేశారు, కానీ రాబోయే స్థానిక ఎన్నికల గురించి ఎక్కడా ప్రస్తావించలేదు.

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై చేపట్టిన ఆపరేషన్ కగార్ పై స్పందిస్తూ ప్రజాస్వామ్య, శాంతియుత వాతావరణంలో ఇరు పక్షాల మధ్య చర్చలు జరగాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.కేసీఆర్ తొమ్మిదిన్నర ఏండ్లు అధికారంలో ఉన్నపడు కూడా ఇదే పంథా కొనసాగింది. ఆపరేషన్ కగార్ చేపట్టి ఏడాదికి పైగా అవుతోంది. ఇప్పటికే భారీ సంఖ్యలో చాలా మంది మృతి చెందడం జరిగింది. ఒక రాష్ట్ర పార్టీగా ఇంతవరకు స్పందించని కేసిఆర్ ఇప్పుడు వామపక్ష భావజాలం ఉన్నపార్టీల, వ్యక్తుల మద్దతు కోసం ఒక లేఖను కేంద్రానికి రాద్దామా.. అని అనడం కన్నా ఈ పని ముందే ఎందుకు చేయలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

ఆద్యంతం కేసిఆర్ ప్రసంగం విన్న కార్యకర్తల్లో ఉత్సాహం వచ్చిందో లేదో తెలియదు కానీ సామాన్య ప్రజల పై ఆ ప్రభావం పెద్దగా కనిపించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 17 నెలలయ్యింది. మధ్యలో వచ్చిన లోక్ సభ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును కూడా బీఆర్ఎస్ గెలవలేకపోయింది. తదనంతరం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి కూడా దూరంగా ఉంది. ఇప్పుడు రజతోత్సవ వేళ కేటీఆర్ కి పార్టీ పగ్గాలు అప్పజెప్పే ప్రయత్నంగా ఈ సభ జరిగినట్లుగా ఉంది. పదేళ్ళ బీఆర్ఎస్ పార్టీ పాలన నచ్చకనే మార్పు కోసం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఐదేళ్ల పాటు అధికారం అప్పజెప్పారు. ఈ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకున్నా, ప్రభుత్వ విధి విధానాలు నచ్చకున్నా ప్రజలు మళ్ళీ మార్పు కోరుకోవడం సహజం. అప్పటి వరకు ప్రభుత్వానికి ఒక బాధ్యతాయుత ప్రతిపక్షంగా రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే సలహాలు,సూచనలు ఇవ్వాలి. అంతేగానీ అధికార, విపక్షాలు ఒకరి మీద మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటే ఇక తెలంగాణ పౌర సమాజానికి ఇచ్చే సందేశం ఏముంటుంది..?

ఈ రజతోత్సవ సభ జరిగింది కేసిఆర్ వారసుడిగా కేటీఆర్ కి పట్టాభిషేకం చేయడానికేనని ప్రజలు భావిస్తే, రానున్న రోజుల్లో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ ఉంది. ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలున్నా వాటి ప్రాభవం తగ్గిందని చెప్పవచ్చు. ఇక ఎంఐఎం పాత బస్తీ హైదరాబాద్ కే పరిమితమైన పార్టీ, భవిష్యత్ లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేస్తే మరో రెండు, మూడు స్థానాలు గెలవడంతో పాటు ఇతర పార్టీల ఓటు బ్యాంకును చీల్చే అవకాశం ఉంటుంది. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిగా ఉన్న పార్టీనీ దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసమని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి బీజేపీ, కాంగ్రెసేతర కూటమిగా ఏర్పడాలని దేశ వ్యాప్తంగా పర్యటించి, వివిధ రాష్ట్రాల్లో పార్టీ కార్యాలయాల్ని కూడా ఏర్పాటు చేశారు. చాలా మంది నేతల్ని బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు, ఐతే ఇది పెద్దగా ప్రభావం చూపలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తెలంగాణకే పరిమితమైన పార్టీ తదనంతరం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఘోర వైఫల్యం చెందింది. ఎన్నికలకు ఇంకా మూడున్నర ఏండ్ల సమయం ఉన్నది. ఈ లోపు గులాబీ పార్టీలో కేసిఆర్ రాజకీయ వారసుడిగా కేటీఆర్ క్రియాశీలకంగా వ్యవహరిస్తే పార్టీ ఏర్పాటైన నాటి నుండి కీలకంగా వ్యవహరించిన నేతలు కేటీఆర్ వెంట నడుస్తారా..? లేదా తెలంగాణ రాజకీయాల్లో మరొక రాజకీయ పార్టీ ఏర్పాటు అయ్యే అవకాశం ఉంటుందా..? అన్న చర్చ కూడా నడుస్తోంది.

జాతీయ పార్టీలకు జాతీయ అంశాలే తొలి ప్రాధాన్యతగా ఉంటాయి, ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి, ఇక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందువరుసలో నిలిచేవి ప్రాంతీయ పార్టీలే. రానున్న రోజుల్లో జమిలి ఎన్నికలు (వన్ నేషన్ వన్ ఎలక్షన్) జరిగితే జాతీయ అంశాలే తెర మీదకు వచ్చి ప్రాంతీయ అంశాలు మరుగున పడే అవకాశం లేకపోలేదు. దేశ వ్యాప్తంగా దాదాపు అన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలున్నాయి, కొన్ని అధికార పార్టీలుగా, మరికొన్ని మిత్ర పక్షలుగా, ఇంకొన్ని ప్రతిపక్షాలుగా తమదైన పాత్రను పోషిస్తున్నాయి. సంకీర్ణ ప్రభుత్వాల్లో ప్రాంతీయ పార్టీల పాత్రే కీలకం. పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ లో మూడు ప్రాంతీయ పార్టీలు (టీడీపీ, వైసీపీ, జన సేన) ఉన్నాయి. వాస్తవానికి రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో గుణాత్మక మార్పు కోసమని పార్టీ పేరు నుండి తెలంగాణ పదాన్ని తొలగించి భారత రాష్ట్ర సమితిగా ఏర్పడిన తర్వాత మరో ప్రాంతీయ పార్టీ ఏర్పాటుకు అనుకూల వాతావరణం నెలకొంది. గతంలో కూడా చాలా సందర్భాల్లో ఇలాంటి ఊహాగానాలు వచ్చినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కీలక దశకు చేరినట్టు అనిపిస్తుంది. ఇక భవిష్యత్ లో రాజకీయ సమీకరణాలు ఏ విధంగా మారుతాయో చూడాలి..


# అనుకున్న విధంగా రిజల్ట్ రాలేదని పిల్లలు బాధ పడుతున్నారా..

## కొన్ని టిప్స్ తో వాళ్ల టెన్షన్ తగ్గించండి

యాంగ్జిటీ. ఇది చాలా పెద్ద సమస్య. తల్లిదండ్రులు, టీచర్స్ వీలైనంత వరకూ విద్యార్థులకు చెప్పాల్సిన మొదటి పాఠం ఇదే. చదువుల్లో వెనకబడితే వాళ్లకి చెప్పాల్సిన తీరులో చెప్పాలి. కానీ..అసలు వెనకబడడమే నేరం అన్నట్టుగా మాట్లాడితే వాళ్లలో ఓ రకమైన ఇన్‌సెక్యూరిటీ బిల్డప్ అవుతుంది. ఇదే రిజల్ట్స్ ఫోబియాకి కారణమవుతుంది. ఎగ్జామ్ రాసే వరకూ ఓ టెన్షన్. అయిపోయిన తరవాత రిజల్ట్స్ వచ్చేంత వరకూ మరో టెన్షన్. ఎంతో మంది విద్యార్థులు ఇలా ఒత్తిడిలోనే గడిపేస్తున్నారు. పైగా పోటీ ప్రపంచం అనే ఓ ట్యాగ్ వాళ్ల మెడకి తగిలించేస్తున్నాం. అప్పటి నుంచే వాళ్లలో ప్రెజర్ మొదలవుతోంది. వాళ్లకి ఇంత ర్యాంక్ వచ్చింది. వీళ్లకి ఇంత ర్యాంక్ వచ్చింది. మన పరిస్థితి ఏమవుతుందో అన్న భయం మెల్లగా స్టార్ట్ అవుతుంది. అది కాస్తా ఓ ఫోబియాలా తయారవుతుంది. అసలు రిజల్ట్స్ వస్తున్నాయంటేనే చాలా టెన్షన్ పడుతున్నారు. వాళ్లు అనుకున్న దానిలో ఏ మాత్రం తేడా వచ్చినా సరే వెంటనే డల్ అవుతున్నారు. కొంత మంది ప్రాణాలు తీసుకునేంత వరకూ వెళ్తున్నారు. దీనంతటికీ కారణం యాంగ్జిటీ. ఇది చాలా పెద్ద సమస్య. తల్లిదండ్రులు, టీచర్స్ వీలైనంత వరకూ విద్యార్థులకు చెప్పాల్సిన మొదటి పాఠం ఇదే. చదువుల్లో వెనకబడితే వాళ్లకి చెప్పాల్సిన తీరులో చెప్పాలి. కానీ..అసలు వెనకబడడమే నేరం అన్నట్టుగా మాట్లాడితే వాళ్లలో ఓ రకమైన ఇన్‌సెక్యూరిటీ బిల్డప్ అవుతుంది. ఇదే రిజల్ట్స్ ఫోబియాకి కారణమవుతుంది.

**మంచి జరుగుతుందని చెప్పాలి**

ఏదైనా పిల్లలు విజువలైజ్ చేసుకుంటారు. ప్రతిదీ వాళ్ల ఊహల్లోనే ఉంటుంది. ఈ రిజల్ట్ ఫోబియాని కూడా తల్లిదండ్రులు ఇదే టెక్నిక్ తో పోగొట్టాలి. ఉదాహరణకు మీకు మంచి మార్కులు వచ్చాయని అనుకుందాం. అప్పుడు ఏం చేస్తావ్. ఎక్కడికైనా ట్రిప్ కి వెళ్దామని అడుగుతావా. లేదా ఇంకేదైనా నీకు నచ్చింది కొనివ్వమని అడుగుతావా అంటూ కొన్ని ప్రశ్నలు వేయాలి. మెల్లగా ఈ ప్రశ్నలకు వాళ్లని అలవాటు చేయాలి. ఇలా చేయడం వల్ల కచ్చితంగా పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయని, అంతా మంచే జరుగుతుందన్న నమ్మకం వాళ్లలో పెరుగుతుంది. ఈ ప్రాసెస్ లోనే యాంగ్జిటీ కూడా తగ్గిపోతుంది.



ఫలితాలు వచ్చేంత వరకూ టెన్షన్ పడకుండా ప్రశాంతంగా ఉండగలుగుతారు. సింపుల్ గా చెప్పాలంటే వాళ్లు టెన్షన్ పడకుండా డైవర్ట్ చేయడం అన్నమాట.

**సెల్ఫ్ కేర్ ముఖ్యం**

ఎగ్జామ్ రిజల్ట్స్ ఎలా వచ్చినా సరే అవేమీ లైఫ్ కన్నా ఎక్కువైతే కాదు. అంటే నీకు నువ్వు ముఖ్యం. ఈ సెల్ఫ్ కేర్ మంత్రాన్ని పిల్లలకు నేర్పించాలి. దీని వల్ల సగం ఒత్తిడి తగ్గిపోతుంది. ముఖ్యంగా పిల్లలను ఏదో ఓ పనిలో ఎంగేజ్ చేయాలి. అనవసరంగా ఎక్కువగా ఆలోచించే టైమ్ ఇవ్వకూడదు. వ్యాయామం చేయించడం, స్విమింగ్ నేర్పించడం, వాళ్లతో టైమ్ స్పెండ్ చేయడం లాంటివి చేస్తుండాలి. ఇదే సమయంలో వాళ్లకు కొన్ని అలవాట్లు కూడా నేర్పించాలి. ఈ బిజీలో పడిపోయి వాళ్లు రిజల్ట్స్ ఫోబియా నుంచి బయటపడతారు. క్రమంగా ఒత్తిడి తగ్గిపోతుంది. వీటితో పాటు మెడిటేషన్, డీప్ బ్రీతింగ్ ఎక్సర్ సైజ్‌లు లాంటివి చేయించాలి. ఇది మనసుని ప్రశాంతంగా ఉంచుతుంది. ఏం జరిగినా మన మంచికే అన్న పాజిటివ్ ఫీలింగ్ ని ఇస్తుంది.

**బ్రాడ్ గా ఆలోచించాలి**

లైఫ్ అంటే కేవలం ఈ ఎగ్జామ్ రిజల్ట్స్ మాత్రమే అన్న ధోరణి నుంచి వాళ్లను బయటపడేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. గ్రేడ్స్ గురించో, ర్యాంక్స్ గురించో పదేపదే ఆలోచిస్తున్నా, వాటి గురించే మాట్లాడుతున్నా వీలైనంత వరకూ వాటి నుంచి డైవర్ట్ చేయాలి. వాళ్ల ఆలోచనా పరిధిని విస్తృతం చేయాలి. కొత్త విషయాలు చెప్పాలి. కొత్తవి తెలుసుకోవాలని ప్రోత్సహించాలి. వాళ్ల బ్రెయిన్ బిజీగా ఉంటే ఈ ర్యాంకుల గోల గురించి పట్టించుకోకుండా ప్రశాంతంగా ఉంటారు. ఓ వ్యక్తి కెపాసిటీని కొలవడానికి ఎగ్జామ్స్ మాత్రమే కొలమానం కాదు అని వాళ్లకి అర్థమయ్యేలా వివరించాలి. ఎలాంటి రిజల్ట్ వచ్చినా ఎక్కువగా ఆదుర్దా పడకూడదని చెప్పాలి. సక్సెస్ అంటే కేవలం గ్రేడ్స్ మాత్రమే కాదు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు పిల్లలకు ఎంత బాగా వివరించగలిగితే అంత మంచిది.

**నెగటివ్ థాట్స్ వద్దు**

అనుకున్న విధంగా ఫలితాలు రాకపోతే తల్లిదండ్రులే ముందుగా డిసప్పాయింట్ అవుతున్నారు. వాళ్లని చూసి పిల్లలు ఇంకా గిల్ట్ గా ఫీల్ అవుతున్నారు. ఇదంతా ఓ నెగటివ్ వైబ్ ని క్రియేట్ చేస్తుంది. వీలైనంత వరకూ నెగిటివ్ థాట్స్ ని పక్కన పెట్టేయాలి. ఇవి ఇలాగే కొనసాగితే ఒత్తిడి మరింత పెరుగుతుంది. ఇది పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. ఇలాంటి సమయాల్లో పిల్లలు తమతో తాము మాట్లాడుకునేలా, వాళ్లలో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సహించాలి. వాళ్లకు ప్రత్యేకంగా టైమ్ కేటాయించాలి. అంతకు ముందు వాళ్లు సాధించిన చిన్న విజయాల గురించి మాట్లాడాలి. వీలైతే ఫ్రెండ్స్, ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడిపేలా చూడాలి. ఇలా చేస్తే నెగటివ్ థాట్స్ అనేవే దగ్గరికి రాకుండా పోతాయి.

# శాశ్వత శాంతి కావాలి



దాదాపు మూడు సంవత్సరాలకు పైగా జరుగుతున్న రష్యా, ఉక్రైన్ యుద్ధం లో ఇరు దేశాలు నష్టపోయాయి. కాకపోతే ఉక్రెయిన్ కు భారీ నష్టం సంభవించింది. యుద్ధ నిర్వహణలో రెండు దేశాల సైనిక వ్యవస్థ పలు సమస్యలు ఎదుర్కొంది. యుద్ధ వీరుల లక్ష్యం కూడా శాంతి ని కోరుకోవడమే. ఈ దిశలో టర్కీ రాజధాని ఇస్తాంబుల్ లో టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ రెండు దేశాలను సమన్వయ పరచి చర్చలు ప్రారంభిస్తారు. ఈ చర్చలకు పుతిన్, జెలెన్ స్కి ఒప్పుకోవడం ముదావహం. ఈ గురువారం నుంచి ఇస్తాంబుల్ లో చర్చలు మొదలవుతాయి. మేం మానవతా దృక్పథం తో వ్యవహరిస్తున్నాం. అందుకే 'ఈస్టర్ డే, విక్టరీ డే సందర్భంగా కాల్పుల విరమణ పాటించి తమ పారదర్శకత నిరూపించు కున్నాం అని పుతిన్ వ్యాఖ్యణించారు. కాని దురదృష్టం ఉక్రైన్ వీటిని పె డ చేవిన పెట్టిందని పుతిన్ వాపోయారు. అయినా సమర్ధవంతంగా ఉక్రైన్ దాడులను అడ్డుకున్నామని పుతిన్ చెప్పారు.ఇప్పుడు రష్యా ప్రకటించిన శాంతి చర్చలకు సిద్ధం అని జెలెన్ స్కి వ్యాక్యానించడం అతనికి యుద్ధం పై గల నష్టం తెలిసి వచ్చినట్లుంది. యుద్ధం ద్వారా అశాంతే రగులుతుందని, అభివృద్ధి కుంటు పడుతుందని అటు జెలెన్ స్కికి ఇటు పుతిన్ కు తెలియడం గమనార్హం. ఇరు దేశాలు పట్టు విడుపులకు,మాటల పంతాలకు పోక శాంతి ని కాంక్షించాలి. రష్యా, ఉక్రైన్ యుద్ధం ముగింపుకు విశ్వం అంతా ఎదురు చూస్తోంది. దానికి మొదటి అడుగు కాల్పుల విరమణ. రెండు దేశాలు కాల్పుల విరమణకు చర్యలు తీసుకోవాలి. అందుకు ఉక్రైన్ అంగీకరించడం, సోమవారం నుంచి మొదలయ్యే ముప్పై రోజుల కాల్పుల విరమణ రెండు దేశాలు సంసిద్ధత వ్యక్తం చేశాయి ఒక వేళ ఉల్లంఘిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఉల్లంఘిస్తే ఆంక్షలు విధిస్తాం అని బ్రిటన్ వెల్లడి చేయగా, పలువురు ఐరోపా నాయకులు కూడా కాల్పుల విరమణే శాంతి ని ప్రొది చేస్తుందని వక్కాణించారు. ఇప్పుడు బంతి రెండు దేశాల మధ్య ఉంది. శాంతా, యుద్ధామా అనేది రష్యా, ఉక్రైన్ దేశాలు నిర్ధారించు కోవాలి. అంది వచ్చిన అవకాశం ఎవరు వదులుకోకూడదు. యుద్ధం ఆగాలని టర్కీ చేస్తున్న రాయభారం ఫలించాలని, ఇస్తాంబుల్ లో శాంతి చర్చలు ఫలించాలని కోరుకుందాం. ఈ దిశలో రష్యా, ఉక్రెయిన్ దేశాలు కూడా శాంతికి ప్రాముఖ్యత ఇవ్వడం శుభ పరిణామం. మూడు ఏళ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో ముఖ్యంగా పౌరులు, వారి బంధువులు నష్టపోయారు. రెండు దేశాలలో పసి పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరణించారు, వారు ఎదుర్కొన్న అవస్థలు వర్ణించలేం. యుద్ధం ఎప్పుడు ఆగునా అని ఎదురు చూస్తున్నారు. రెండు దేశాలకు పర్యాటకులు రాకపోవడం తో ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది యుద్ధ నష్టం పూడ్చకోవటం తోనే సరిపోయింది. అనేక చారిత్రక కట్టడాలు, సుందర భవనాలు నేల మట్టం కావడం దురదృష్టం. ఈ విపత్కర పరిస్థితులు చూసే టర్కీ కి ముందుకు వచ్చి రెండు దేశాల అధ్యక్షులతో చర్చించి శాంతికి శ్రీ కారం చుట్టింది. టర్కీ అధ్యక్షుడి ప్రయత్నాలు సఫలం కావాలని కోరుకుందాం.

- కనుమ ఎల్లారెడ్డి, 93915 23027

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
9247580946

# భారీ భద్రత నడుమ ప్రపంచ సుందరీమణుల పర్యటన

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హన్మకొండ మహా;** పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హిరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడం తో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్ల పై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్ష జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని, ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపి, 11ఏసిపిలు, 32మంది ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హోంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# బంధన్ హాస్పిటల్ పై చర్యలు ఉండవా?

## ప్రైవేట్ హాస్పిటల్స్ పై విచారణ పేరుతో అధికారుల కాలయాపన

### అర్హత, అనుభవం లేని వైద్యులచే వైద్యం.. ఎంతో మంది జీవితాలతో చెలగాటం ప్రజల మండిపాటు




**హన్మకొండ మహా;** గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు అందినా పట్టించుకోని జిల్లా వైద్యాధికారులు ఇంకా ఎంత మంది ప్రాణాలు పోతే అధికారులు చర్యలు తీసుకుంటారో అని బాధితులతో పాటు ప్రజలు మండి పడుతున్నారు. గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ రోగుల మృత్యు ఒడిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హత, అనుభవం లేని వైద్యుల ట్రీటిమెంట్ చేయడం వల్లే నిండు ప్రాణం గాలిలో కలిసిపోయిందని బాధితులు వెల్లడిస్తున్నారు. సదరు హాస్పిటల్ పై ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని తాజాగా బంధన్ ఆస్పత్రిలో మొన్న ఓ వ్యక్తి ప్రాణం కోల్పోవడం నగరంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

**గతంలో బంధన్ పై ఫిర్యాదులు**

గతంలో వైద్యం వికటించిన వారు వైద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు. తీసుకోవడం లేదు. ఆఫీసర్లు గత కంప్లయింట్స్ ఆధారంగా చర్యలు తీసుకొని ఉండుంటే మరో ప్రాణం పోయేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కోరుతున్నారు. గత కొంతకాలంగా జిల్లా వైద్యాధికారులు ప్రైవేట్ హాస్పిటల్ లో జరిగిన సంఘటనలపై విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ప్రజలు మండి పడు తున్నారు.



# శాతవాహన వర్సిటీలో లా కాలేజీకి బార్ కౌన్సిల్ ఆమోదం

- ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు షురూ...
- ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి
- గతంలో న్యాయశాఖ మంత్రిని కలిసిన బండి సంజయ్

**కరీంనగర్, మహా:** కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) మంజూరు కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన క్రుషి ఫలించింది. లా కళాశాల అనుమతికి లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సు ప్రారంభం కానుంది. శాతవాహన వర్సిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ గతంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లారు. సంబంధిత శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మొత్తం 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

# జన్నారం కాంగ్రెస్ సమావేశానికి హాజరైన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ మహా:** మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగిన జైబాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమానికి ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై శ్రేణులకు దిశా నిర్దేశం చేసారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు పార్టీ పటిష్టతకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు. పలువురు ఆదివాసీ కార్యకర్తలను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దండె విఠల్ , ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి పాల్గొన్నారు.



# మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

- జగిత్యాల జిల్లా( ఏఐటీయూసీ) మున్సిపల్ సంఘం
- యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్

**జగిత్యాల, మహా:** భారతదేశ వ్యాప్తంగా మే20తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ జగిత్యాల జిల్లా మున్సిపల్ సంఘం(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ సమ్మె నోటీస్ ఇవ్వడం అనంతరం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు 102 సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్మికుల హక్కులను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నది కేంద్ర ప్రభుత్వం, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 47 కోట్ల మందికి నష్టం కలుగుతున్న సందర్భంలో భారతదేశంలో ఇప్పటికే 27 సార్లు సమ్మెలు చేసి 4 కోడ్లు అమలు కాకుండా ఆపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో మళ్లీ 4కోడ్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అందులో భాగంగా దేశవ్యాప్తంగా మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యాలన్నారు. కార్మికులందరూ మే 20 రోజు జరిగే ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనేందుకు సహకరించాలని కమిషనర్ ని కోరడం జరిగింది. శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా సమ్మె చేస్తామని ముందస్తు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.

# డీసిల్టింగ్ పనులను త్వరగా పూర్తి చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి

### పోచమ్మ జంక్షన్ ను సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశం



**వరంగల్ మహా;** డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళ వారం బల్దియా పరిధి లోని 14 22 డివిజన్ పరిధి లో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ డీసిల్టింగ్ పనుల పురోగతిని పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు ఈ సందర్భం గా పోచమ్మ జంక్షన్ లో పర్యటించిన మేయర్ అధికారులకు సూచనలు చేస్తూ జంక్షన్ ను సుందరం గా తీర్చి దిద్దాలని దేశాయి పేట డౌన్ ప్రాంతం లో పర్యటించి నీటి లీకేజీ నీ పరిశీలించిన మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేస్తూ ఈ ప్రాంతం లో లీకేజీ లు లేకుండా శాశ్వత పరిష్కారం చూడాలని కొబ్బరి బొండాలు విక్రయదారుడుతో మాట్లాడే క్రమంలో వినియోగించిన బోండాలను అక్కడే వేయడాన్ని గమనించి బొండాలు కో కో పిట్ యూనిట్ కు తరలించేలా చూడాలని ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. డ్రైన్ ల మీద డబ్బాలు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించి సిల్ట్ తొలగించాలని సూచించారు. కోట చెరువు యూ టి వద్ద కొనసాగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమార స్వామి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి, డి ఈ లు రంగారావు, కృష్ణ మూర్తి, టి పి ఎస్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా బహిరంగ సభ

## కొండా దంపతులను ఆహ్వానించిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు

**వరంగల్ మహా;** ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా వక్ఫ్ బచావో దస్తూర్ బచావో పేరుతో వరంగల్ లోని ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్ లో ఈనెల 18వ తేదీన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యుడు మౌలానా ఫసియుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మంత్రి కొండా సురేఖ లను ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా, ఆహ్వానించడం జరిగింది. ఈ బహిరంగ సభకు సంబంధించిన వసతుల కోసం కమిటీ సభ్యులు కొండా మురళీధర్ రావు కు విన్నవించారు. ఇందుకు వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కావలసిన సభకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్సు దర్గా పీఠాధిపతులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## ఈ నెల 20న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెమంచాలలో సమ్మె వాల్ పోస్టర్ విడుదల సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**

ఈ నెల 20 న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ... ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు తీసుకొస్తుందని అన్నారు. కార్మికులు కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం దానికి విరుద్ధంగా చట్టాలు తీసుకొచ్చి కార్మికునికి 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పిస్తే పాలక ప్రభుత్వాలు దానిని అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20 తారీకున దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించడం జరిగింది. ఈ సమ్మెలో మండలం లోని గ్రామ పంచాయతీ, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులతోపాటు ఇతర రంగాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు జగన్, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు అమృత, సంతోష, తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న ట్యాబ్ ను అప్పగించిన పోలీసులు

**హన్మకొండ మహా;** హనుమకొండ లోని స్నేహ నగర్ కు చెందిన గుగులోతు రిషిక అనే విద్యార్థిని 12/5/25 తేదీన హైదరాబాదులో IP MAT పరీక్ష రాసి మంగళవారం మధ్యాహ్నం హైదరాబాదు నుండి హనుమకొండ వరకు ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేసి సుబేదారి బస్ స్టాప్ వద్ద బస్సు దిగి ఇంటికి చేరుకునే లోగా తన వెంట తీసుకువచ్చిన ట్యాబ్ కనిపించలేదు. వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ కు వెళ్లి సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యానారాయణ రెడ్డికి దరఖాస్తు చేయగా సుబేదారి ఎస్సై రామారావు, కానిస్టేబుల్ లియాఖత్ ఆలీ లు వెంటనే స్పందించి గుగులోతు రిషిక పోగొట్టుకున్న ట్యాబ్ ను త్వరితగతిన బాధితురాలికి అప్పగించామని ఇన్స్పెక్టర్ తెలిపారు.



# పూర్తి స్థాయిలో మార్కెట్ వర్తక సంఘం కమిటీ ఏర్పాటు

## నూతన అధ్యక్షులుగా జారతి శ్రీనివాస్

**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం కమిటీ సభ్యులను ఎంపిక చేసుకుని పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డివిజన్ లోని గ్రాండ్ గాయత్రి హోటల్ లో మార్కెట్ వ్యాపారస్తుడు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ అధ్యక్షతన నూతన అధ్యక్షులు జారితి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి గులాం సర్వర్ మున్న, కోశాధికారి మల్లూరి బాబురావు, ఆధ్వర్యంలో నూతన కమిటీని 81 మందితో ఏర్పాటు చేసుకున్నారు. అనంతరం మార్కెట్ వ్యాపారస్తులు కార్పోరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, గులాం అఫ్జల్, మజీద్ అహ్మద్ బాబా, కర్ర వెంకన్న, పార్ష గోపి ,కర్ర నాగేశ్వర్ రావు, చింతాకుల సునీల్, దేవరపల్లి ఆనంద్ ,బిక్షపతి, సదానందం, ప్రతిపాదన మేరకు కమిటీని నియమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 27వ డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మంచి వాతావరణంలో అన్ని వర్గాలకు అవకాశం కల్పిస్తూ జంబో కమిటీ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అని మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి పదంలో ముందుకు నడిపించేందుకు స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయినటువంటి కొండా సురేఖ మురళీధర్ రావు సహాయ సహకారాలు తీసుకుంటామని తెలిపారు. ఈ కమిటీ రానున్న ఐదు సంవత్సరాలు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మార్కెట్ సమస్యల విషయంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిన్న మల్లేశం, జాల రాజేంద,ర్ భారతి వెంకన్న, మోయిద్ కర్ణాకర్, సూరం రాజేందర్, హరి ప్రసాద్, రాజకుమార్ , సుధాకర్, నాగరాజు, విజయ్, అనిల్, మినీ హోల్ సేల్ వ్యాపారస్తులు, తోపాటు 6*6 ప్లాట్లు 158 మంది కాంప్లెక్స్ ఆకుకూరల వర్తకులు, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ వారు వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు

## అందత్వ నివారణకై ఉచిత కంటి ఆపరేషన్

### ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కళావతి బాయి

### లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, లయన్ ఐ హాస్పిటల్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**

వృద్ధులకు చూపు మందగించిన వృద్ధులకు, కంటి సమస్యలు ఉన్న వారికీ, ఆమనగల్ లయన్స్ క్లబ్ కొండంత అండగా నిలుస్తుంది. రంగారెడ్డి జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ కళావతి బాయి వారి ఆదేశానుసారంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్ రెడ్డి లయన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో, ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని జిల్లా చెర్మన్ లయన్ బి యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్తాలమిక్ ఆఫీసర్ యం చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు తమ కళ్ళను శుచి శుభ్రత పాటించాలని 50సం" దాటిన ప్రతి ఒక్కరు 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు విధిగా చేయించుకోవాలని, కంటి శుక్లాలు ఉన్నవారికి కంటి ఆపరేషన్లు చేయించి, తిరిగి చూపు అందేల లయన్స్ క్లబ్ అమనగల్లు కృషి చేస్తుందన్నారు. మధుమేహ వ్యాధి గ్రస్తులు, బిపి ఉన్నవారు తప్పకుండ ప్రతి 6 నెలలకు ఒక్కసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో 72 మందికి కంటి పరీక్షలు పరీక్షలు, 45 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమ్మితం రాంరెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ తరలించినట్లు, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి ఎంగలి బాలకృష్ణ, సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి, పిఆర్ఓ పాషా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బాధితులకు అండగా ఉంటా

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కరుణ పరపతి సంఘంలో సభ్యులుగా ఉన్న సుమారు 500 మంది బాధితులకు బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు వరంగల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అండగా నిలిచారు. గత వారం రోజుల క్రిందట కరుణ పరపతి సంఘం తవటం వెంకటయ్య అనే వ్యక్తి సంఘం పేరు చెప్పి 4 కోట్ల రూపాయలు కాజేసాడు. ఈ సందర్భంగా మంగళవారం బాధితులు మీల్స్ కాలనీ స్టేషన్ ను చేరుకొని సుమారు 500 మంది వారికి న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మిస్ కాలనీ సీఐ జూపల్లి వెంకటరత్నం కు వారి సమస్యను వివరించి, వరంగల్ సిపి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూడాలని అంత వరకు వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నే రవీందర్, మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుతోట రాజు, స్థానికులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

**వరంగల్ మహా;** తెలంగాణ ప్రభుత్వం లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎస్ఆర్ఎస్) గడువును రాష్ట్ర ప్రభుత్వం మరో మారు పెంచింది. ఫీజు చెల్లింపుపై 25 శాతం రాయితీ వర్తించే గడువును తాజాగా మే 31, 2025 వరకు పొడిగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన జీఓను మంగళవారం విడుదల చేసింది. ప్రభుత్వం ఫిబ్రవరిలో ప్రకటించిన వన్ టైం సెటిల్మెంట్ స్కీమ్లో భాగంగా తొలుత మార్చి 31 వరకు ఈ రాయితీ గడువును అందుబాటులోకి తెచ్చింది. అనంతరం దానిని ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ఏప్రిల్ చివరి వారంలో ప్రభుత్వ సెలవులు రావడంతో ఫీజు గడువును మరో మూడు రోజులు పొడిగించి మే 3 వరకు చెల్లించుకునేలా అవకాశం కల్పలించింది. తాజాగా మే 31 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణశాతం పెరిగింది

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## నైపుణ్యం గల ఉపాధ్యాయులతో విద్యాబోధన

## 91 శాతం ఉత్తీర్ణత సాధించారు..

## భవిష్యత్తులో 100% ఉత్తీర్ణత సాధించాలి



**రాజేంద్రనగర్, మహా:**

పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం బడిబాట కార్యక్రమాని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో 202425 పదోతరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాల విద్యార్థి కె. పూజ 574 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలవడంతో పాటు రంగారెడ్డి జిల్లాలో మూడవ స్థానం సాధించారు. అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థుల అభినందన సభను షాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య టాపర్ గా నిలిచిన విద్యార్థులు కే. పూజ కు 10 వేలు, 504 మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు 5000 రూపాయలు నగదు పురస్కారాన్ని ఎస్. సిద్ధు , ఎం. వర్షిని లకు డబ్బులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల మాయలో పడొద్దని ఇతవు పలికారు. ప్రయి వేటులో బోధన తక్కువ ఆర్భాటం ఎక్కువ అన్నారు. తన సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెద్ద షాపూర్ పాఠశాల అభివృద్ధికి అన్ని రకాల సహకారం అందిస్తామని అన్నారు. మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి వల్లనే పెద్ద షాపూర్ పాఠశాలకు మంచి పేరు వచ్చిందని అభినందించారు. ఎస్సై నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రాజకీయ నాయకులకు చిన్న చూపు వద్దన్నారు. పదవ తరగతి విద్యార్థుల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు తన వంతుగా 6000 రూపాయలను అందజేశారు. హెచ్ఎం గోపాల్ మాట్లాడుతూ పాఠశాలలో 69 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తే 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించార ని అన్నారు. అందులో 29 మంది విద్యార్థులు 400కు పైగా మార్పులు సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని అభినందించారు.ఉపాధ్యాయుల కృషి వల్లనే మెరుగైన ఫలితాలు సాధించామని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాలలో దాతల సహకారంతో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ స్క్రీన్ లు ఉన్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తమ పాఠశాల విద్యార్థులు గతంలో సైన్స్ ఫెయిర్ లో మండల జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్నారని రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనన్నారు. మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ దాతలు పాఠశాల అభివృద్ధికి సహకరించడం వల్ల అన్ని రకాల సౌకర్యాలతో పెద్ద షాపూర్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పథంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి గణేష్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ, మహేష్ యాదవ్, రవి నాయక్, సత్యం , ప్రదీప్, నర్సింహ ప్రయిమరీ స్కూల్ హెచ్ఎం డి . బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### మంచి డాక్టర్ ను కావాలని ఉంది

తాను మంచి మార్కులు సాధించి టాపర్ గా నిలవడంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వారందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు టీచర్లు చెప్పిన మాట తప్పకుండా వినాలి. తాను చక్కగా చదువుకొని భవిష్యత్తు లో ఒక మంచి డాక్టర్ కావాలని ఉంది.

# ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## ప్రజాసేవలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ



**వరంగల్ మహా;** ఈ జీవితం ప్రజా సేవకే అంకితం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. మంగళవారం వరంగల్ ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ముఖ్యంగా ప్రజలు ఏ సమస్య ఉన్న పైరవీలకు తావు లేకుండా నిరభ్యంతరంగా తమను సంప్రదించవచ్చని వరంగల్ క్యాంప్ కార్యాలయంలో కానీ హనుమకొండ రాంనగర్ లో తాము అందుబాటులో లేకుంటే తమ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ తెలిపారు . ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతులు ఎల్లవేళలా అండగా ఉంటారని, కార్యకర్తలను నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.





# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్, మహా:** కొందుర్గ్ మండలంలోని విశ్వనాథ్ పూర్,వెంకిర్యాల గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సు కి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. జిల్లాలోనే పైలట్ ప్రాజెక్టుగా కొందుర్గ్ మండలం ను ఎంపిక చేశారు.కావున భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవడానికి రైతులు, భూ యజమానులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,తహసీల్దార్ రమేష్ కుమార్, దామోదర్ రెడ్డి,గోవర్ధన్ గౌడ్,మల్లేష్ గౌడ్,లింగం గౌడ్, మాసయ్య, రామకృష్ణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, కృషయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్,టి,ఐ కమిషనర్ గా దేశ్ పాల్ భూపాల్



**రాజేంద్రనగర్, మహా,** ఆర్.టి.ఐ కమీషనర్ రాజేంద్రనగర్ పరిధిలోని మాణికమ్మ కాలనీ వాసిని దేశ్ పాల్ భూపాల్ ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు. దేశ్ పాల్ భూపాల్ కి సోషల్ సర్వీస్ లో అపారంభం కలిగిన వ్యక్తి వారి సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సిఫారసు మేరకు మంగళవారం ప్రభుత్వం దేశ్పాల్ భూపాల్ ని ఆర్,టి,ఐ, కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.




# మత్స్య సోసైటికి 10 లక్ష రూపాయాలు ఇవ్వాలి

## మహిళా మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్ధరించాలని, మే 15న మత్స్యకారుల మహా ధర్నా

**రాజేంద్రనగర్, మహా :** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టిఎంకేఎం కేస్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్, మత్స్యకార మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కో కన్వీనర్ నీరటి అనురాధ, శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో మత్స్య కారుల మహిళల సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ సమావేశానికి (టీఎంకేఎం కేఎస్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముందుగా మే 15న జరిగే మత్స్యకారుల మహా ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మత్స్య మిత్ర మహిళా గ్రూపులను పునరుద్ధరించాలి. ప్రతీ మత్స్య మహిళా సోసైటికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయని అందజేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు 50 ఎండ్లు నిండిన మత్స్యకారులకు వృద్యాప పించన్లు ఇవ్వాలని, ఎన్సీడీసీ ఎన్ఎఫ్ డీబి, స్కీమ్ నజ కొనసాగించి 90శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో నీరటి అనురాధ, జ్యోతి, మాధవి, సవిత ,స్వప్న, లతిక, రజిత ,లత ,సుష్మ, సరస్వతి, లక్ష్మి, నాగమణి, ఈశ్వరమ్మ, విజయలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వ్యాపారుల విభాగానికి మెరుగైన ఔట్లుక్ ని అందిస్తుంది

**మహా, హైదరాబాద్:** ప్రపంచంలో పెద్ద అకౌంటింగ్ బాడీ అయిన సి పి ఏ ఆస్ట్రేలియా నిర్వహించిన 16 వ ఆసియా పసిఫిక్ చిన్న వ్యాపారుల సర్వే ప్రకారం ఇండియా యొక్క చిన్న బిజినెస్ విభాగం అనేది ఆసియా పసిఫిక్ ప్రాంతం లో సానుకూల మరియు డైనమిక్ ఎదుగుదల ని అందిస్తుంది. ఇండియా యొక్క సర్వే ఫలితాలు 78 శాతం భారత దేశం లో ఉన్న చిన్న వ్యాపారులను గత సంవత్సరం మెరుగు పరిచింది. అది దేశం యొక్క బలమైన మరియు ప్యాన్డమిక్ తరువాత రికవరీ ని చూపిస్తుంది. మిస్టర్ ప్రఫుల్లా చాజెద్ సి పి ఏ ఆస్ట్రేలియా లో ఒక సర్టిఫై చేసిన మరియు అభ్యాసం లో ఉన్న అకౌంటెంట్. అతనికి ఇండియా లో 30 సంవత్సరాల ఎకౌంటింగ్ మరియు ఫినాన్స్ అనుభవం ఉంది. అతను ఈ ప్రేరణ ని ఉత్తేజితమైన వ్యాపార పర్యావరణం నాడుపుతుంది మరియు ఆధునీకరణ మరియు వేగవంతమైన డిజిటల్ మార్పు మీద ఉంది అని అన్నారు. వ్యాపార సామర్థ్యం ఎక్కువ ఉంది. దానిలో 86 శాతం మంది ఈ సంవత్సరం వారి వ్యాపారం పెరుగుతుంది అని అనుకుంటున్నారు.



# సీసీ రోడ్డు ధ్వంసం చేసిన అక్రమార్కులు...!!

- ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డువస్తుందని ధ్వంసం
- నోటీసులు అందజేసిన కార్యదర్శిపై దురుసుగా ప్రవర్తించిన కబ్జాదారుడు

**అనంతగిరి మే 13 మహా :** కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్లను నిర్మించి ప్రజలకు వసతులు కల్పిస్తుంటే మరోవైపు కబ్జాదారులు మాత్రం రోడ్లను ఆక్రమించి ధ్వంసం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని యసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండ ఐదో వార్డు లో ఐదు లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు...గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి రోడ్డుని ధ్వంసం చేసి ప్రహరీ గోడ కట్టేందుకు పనులు చేపట్టాడు. ఇట్టి విషయంపై స్థానికులు సదురు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గ్రామ కార్యదర్శి రోడ్డుని ఆక్రమించి ధ్వంసం చేసిన వ్యక్తికి నోటీసులు అందజేశారు.ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమే కాక నోటీసులు అందజేసినందుకు కార్యదర్శిపైన కబ్జాదారుడు వాదనకు దిగినట్లు సమాచారం.నిత్యం ప్రజలు సంచరించే రోడ్డుని ఆక్రమించి ప్రహరీ గోడ కట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పట్ల ఉన్నత అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఎక్సైజ్ పోలీసులు

## అతని వద్ద నుంచి 11 కేజీల గంజాయి స్వాధీనం

**రాజేంద్రనగర్, మహా :** శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్ర నగర్ సర్కిల్ పీవీ నరసింహారావు ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 240 వద్ద విశ్వసనీయ సమాచారంమేరకు గంజాయి తరలిస్తున్న సుదీప్ కుమార్ జెన అనే వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడిస్సా నుంచి సుదీప్ జీనా గంజాయి తెచ్చి హైదరాబాదులో ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ,అతని వద్ద నుండి సుమారు 11 కేజీల గాంజాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

# చురుగ్గా కదులుతున్న నైరుతి రుతుపవనాలు

## రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షా లు

## జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరింపు

**మహా, జాతీయం**

గ్రీష్మంతో మాడుతున్న దేశానికి చల్లని కబరు వచ్చేసింది. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతానికి చేరినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. రుతుపవనాల ఆగమనం దృష్ట్యా గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది. రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులంతటితో పాటు దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. మే 27 నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా జరిగితే 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం మళ్లీ ఇప్పుడే అవుతుంది. ఆ ఏడాది మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.



# పడి లేచిన పసిడి ధరలు! తులం ఎంతంటే..

స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. నిన్నటి మార్కెట్ సెషన్‌లో భారీగా తగ్గిన బంగారం ధరలు ఈ రోజు తిరిగి స్వల్పంగా పెరిగాయి. వివిధ ప్రాంతాల్లో మంగళవారం రోజున గోల్డ్ రేట్లు (Today Gold Rates) ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.87,650 (22 క్యారెట్స్), రూ.95,620 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. నిన్నటి ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.150, రూ.160 పెరిగింది. చెన్నైలో మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.150, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.160 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.87,650 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.95,620 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.150 పెరిగి రూ.87,800కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.160 పెరిగి రూ.95,770 వద్దకు చేరింది.

## వెండి ధరలు

బంగారం ధరల మాదిరిగా కాకుండా మంగళవారం వెండి ధర(Silver Prices)లు తగ్గాయి. నిన్నటితో పోలిస్తే వెండి ధర కేజీపై రూ.1,000 తగ్గింది. దాంతో కేజీ వెండి ధర రూ.1,09,000 వద్దకు చేరింది.



# పదేళ్ల తర్వాత గూగుల్ లోగోలో మార్పులు

గూగుల్ దాదాపు దశాబ్ద కాలం తర్వాత తన ఐకానిక్ లోగోలో మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ లోగో 'జీ'ను కొత్త డిజైన్‌తో పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు కొత్త లోగో వెర్షన్‌ను ఆవిష్కరించింది. ఇది ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం రంగుల్లో బ్లాక్‌లకు బదులుగా ఒకే రంగులో ఫ్లూయిడ్ గ్రేడియంట్ విధానాన్ని అనుసరించింది. 2015 నుంచి 'జీ' లోగోను కంపెనీ మార్పు చేయలేదు.

**న్యూ లుక్: డిఫరెంట్ ఏంటి?**

కొన్నేళ్లుగా ఫ్లాట్‌గా బ్లాక్‌ల్లో రంగులకు బదులుగా 'జీ' లోగో ఇప్పుడు నాలుగు రంగులను మిళితం చేసే గ్రేడియంట్‌ను కలిగి ఉంది. ఇది ఐకాన్‌కు మరింత ఆధునికత, డైనమిక్ రూపాన్ని ఇస్తుంది. అన్ని విభాగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకోవాలనే గూగుల్ ఉద్దేశానికి ఇది ఒక చిహ్నంగా పనిచేస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏఐ జనరేటివ్ అసిస్టెంట్ గూగుల్ జెమిని బ్రాండింగ్‌కు అనుగుణంగా ఈ పరిణామం చోటు చేసుకున్నట్లు తెలిపారు.

**ఐఓఎస్, పిక్సెల్ యూజర్లకు..**

గూగుల్ సెర్చ్ యాప్ ద్వారా ముందుగా ఐఓఎస్, పిక్సెల్ యూజర్లకు కొత్త 'జీ' లోగో అందుబాటులోకి రానుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. గూగుల్ యాప్ బీటా వెర్షన్ 16.18 ద్వారా కొన్ని ఆండ్రాయిడ్ డివైజ్‌ల్లో కూడా దీన్ని ఉపయోగించనున్నట్లు చెప్పారు. గూగుల్ ఇంకా దీని విడుదల తేదీని తెలియజేయలేదు. అయితే రాబోయే కొన్ని వారాల్లో కొత్త లోగో మరిన్ని డివైజ్‌ల్లో అందుబాటులో ఉంటుందని తెలిసింది. క్రోమ్, మ్యాప్స్, జీమెయిల్, డ్రైవ్ వంటి ఇతర లోగోలను మారుస్తారా.. లేదా యథావిధిగా ఉంచుతారా? అనే దానిపై ఇంకా స్పష్టత లేదు.

# ఐబీఎం హెచ్‌ఆర్‌లో ఏఐ!




కార్పొరేట్ కంపెనీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగం గణనీయంగా పెరుగుతోంది. అంతర్గత ప్రక్రియలను ఆటోమేట్ చేయడానికి, రోజువారీ పనులను తగ్గించేందుకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ సర్వీస్ కంపెనీ ఐబీఎం తన హెచ్‌ఆర్ (మానవ వనరుల) సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ వ్యవస్థలతో భర్తీ చేస్తున్నట్లు తెలిపింది. ఈ ఏఐ కొంతమంది హెచ్‌ఆర్ ఉద్యోగుల పనిని రీప్లేస్ చేస్తుందని పేర్కొంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సాధనాల వైపు కంపెనీ ఎక్కువగా మొగ్గు చూపుతుందని సంస్థ సీఈఓ అరవింద్ కృష్ణ చెప్పారు. కంపెనీలు అంతర్గత ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, మాన్యువల్ పనులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కృత్రిమ మేధపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు ఈ ధోరణి వల్ల తెలుస్తుంది. ఐబీఎం హెచ్‌ఆర్ విభాగంలో పూర్తిస్థాయి ఏఐ వాడకానికి సంబంధించి నిర్దిష్ట కాలపరిమితిని తెలియజేయనప్పటికీ, ఇప్పటికే 200 ఉద్యోగులను తొలగించినట్లు కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. హెచ్‌ఆర్ ఉద్యోగాల తగ్గింపు అంటే కంపెనీ మొత్తంగా ఆ విభాగంలోని ఉద్యోగులను పూర్తిగా తొలగిస్తున్నట్లు కాదు. ఆటోమేషన్ ప్రక్రియలకు అనుగుణంగా ఏఐను వాడుతున్నారు. హెచ్‌ఆర్‌లో ఇతర విభాగాల్లో ఉద్యోగులు యథావిధిగా పని చేస్తారు. వాస్తవానికి ఐబీఎం మొత్తం ఉద్యోగుల సంఖ్య ఇటీవల పెరిగింది. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, మార్కెటింగ్, సేల్స్ వంటి విభాగాల్లో ఎక్కువ నియామకాలు జరుగుతున్నాయి. ఇందులో సమస్యా పరిష్కారం, ఇంటర్ పర్సనల్ నైపుణ్యాలు కీలకంగా మారుతున్నాయి. ఈ సందర్భంగా వాల్ స్ట్రీట్ జర్నల్‌తో మాట్లాడిన కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ.. సంస్థలో కొన్ని పనులను ఆటోమేట్ చేయడం వల్ల ఇతర విభాగాల్లో పెట్టుబడులు పెట్టడానికి వనరులు సమకూరుతున్నాయని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్‌ను కొన్ని ఎంటర్‌ప్రైజ్ వర్క్‌ఫ్లోలపై ఉపయోగించడం వల్ల కార్యకలాపాల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. కంపెనీలో మొత్తం ఉద్యోగుల సంఖ్య పెరిగిందన్నారు. ఇతర విభాగాల్లో ఉద్యోగులను రిక్రూట్ చేసుకునేందుకు హెచ్‌ఆర్‌లోని ప్రస్తుత ఏఐ వ్యవస్థలు అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు.



# భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

అమెరికా - చైనా టారిఫ్‌లకు 90 రోజులు బ్రేక్ పడిన తరువాత.. భారీ లాభాల్లో పయనించిన దేశీయ స్టాక్ మార్కెట్లు, మళ్ళీ ఈ రోజు (మంగళవారం) ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి భారీ నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 1,281.68 పాయింట్లు లేదా.. 1.55 శాతం నష్టంలో 81,148.22 వద్ద, నిఫ్టీ 346.35 పాయింట్లు లేదా 1.39 శాతం నష్టంతో.. 24,578.35 వద్ద నిలిచాయి. ఇన్స్పిరిసిస్ సొల్యూషన్స్, డైనమిక్ కేబుల్స్, లింక్, ఇన్ఫోబీన్స్ టెక్నాలజీస్, గిన్ని ఫిలమెంట్స్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. డీఎంసీసీ స్పెషాలిటీ కెమికల్స్, గణేష్ హౌసింగ్ కార్పొరేషన్, అనుప్ ఇంజనీరింగ్, కృష్ణ డయాగ్నోస్టిక్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# కాలుష్య భూతంపై వారుణాస్త్రం!..


## ఢిల్లీలో రూ. 3 కోట్లతో మేఘమథనం

ఢిల్లీ: చినుకు కోసం మేఘాలను చిలకబోతోంది దేశ రాజధాని ఢిల్లీ నగరం. కాలుష్య రక్కసిని సంహరించడానికి వరుణుడినే ఓ అస్త్రంగా సంధించబోతోంది. సాంకేతిక పరిజ్ఞానం దన్నుతో ఢిల్లీ నగరం కాలుష్య భూతంతో పోరాటానికి సిద్ధమవుతోంది. ఢిల్లీలో ఈ నెలాఖరు నుంచి ఐదు ప్రదేశాల్లో మేఘమథనం ట్రయల్స్ నిర్వహించనున్నారు. మేఘాలు, తేమ ఆధారంగా ఆ ఐదు ప్రాంతాలను అప్పటికప్పుడు నిర్ణయిస్తారు. సరైన తేమ ఉంటేనే మేఘాలు వర్షిస్తాయి. అందుకే అనువైన మేఘాలు, సరిపోను తేమ వంటి అంశాలను గమనించి ఆ ఐదు ప్రదేశాలను ఎంపిక చేయనున్నారు. భద్రతా కారణాల రీత్యా లుట్యెన్స్ ఢిల్లీ, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాంతాలను మేఘమథనం నుంచి మినహాయించినట్టు అధికార వర్గాలు తెలిపాయి.


కాన్పూర్ ఐఐటీ సాంకేతిక సహకారంతో ఢిల్లీ శివార్లలో అమలయ్యే ఈ ప్రాజెక్టు వ్యయం రూ.3.21 కోట్లు. 100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో కృత్రిమ వర్షం తొలి ట్రయల్ నిర్వహిస్తారు. ఒక్కో ప్రయోగం వ్యవధి గంట నుంచి గంటన్నర. వేర్వేరు రోజుల్లో జరపనున్న ఈ మేఘమథనం కోసం 13 కేంద్ర, రాష్ట్ర (ఢిల్లీ) ప్రభుత్వ సంస్థల నుంచి లాంఛనపరమైన అనుమతులు లభించాల్సివుంది. ఢిల్లీలో కృత్రిమ వాన కురిపించాలనే ప్రతిపాదనలు తెరపైకి రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం 2023 శీతాకాలంలో ఈ ప్రతిపాదనను ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవంటూ ఆ కార్యక్రమాన్ని అప్పట్లో అది విరమించుకుంది.

నిరుడు శీతాకాలంలోనూ మేఘమథనం కోసం 'ఆప్' సర్కారు పాకులాడింది. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదంటూ ఆ ప్రయత్నం నుంచి మరోమారు వెనక్కు తగ్గింది. ఈ ప్రయోగంలో వర్షించడానికి అనుకూలమైన, సరిపోను తేమ గల మేఘాల కోసం శాస్త్రవేత్తలు అన్వేషిస్తారు. వాటిని గుర్తించాక సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ (ఉప్పు), డ్రై ఐస్ (ఘనీకృత కార్బన్ డై ఆక్సైడ్) వంటి రసాయన పదార్థాలను విమానంలో తీసుకెళ్లి ఆ మేఘాలపై చల్లుతారు. అలా మేఘాలు వర్షిస్తాయి. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి పలు దేశాల్లో ఇలాంటి 'స్వల్పకాలిక' ప్రయోగాలు చేస్తున్నారు. అయితే వీటితో ఉపయోగమెంత అనేది ఓ చర్చనీయాంశంగానే మిగిలింది!

# కల్తీ మద్యం సేవించి 14 మంది మృతి, ఆరుగురు పరిస్థితి విషమం



ఛండీఘడ్: పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కల్తీ మద్యం సేవించి 14 మంది మృతి చెందారు. మరో ఆరుగురు పరిస్థితి విషమంగా మారింది. దుర్ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. 'సోమవారం రాత్రి 9:30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. సమాచారంతో బాధితుల్ని అస్పత్రికి తరలించాం. వారిలో 14 మంది అమృత్‌సర్ డిప్యూటీ కమిషనర్ సాక్షి సాహ్ని మాట్లాడుతూ..నిన్న రాత్రి మద్యం సేవించిన ఐదు గ్రామాలకు చెందిన ప్రజల పరిస్థితి విషమంగా ఉందని మాకు సమాచారం అందించింది. వెంటనే సంబంధిత గ్రామాలకు వైద్య బృందాల్ని పంపించాం. ఇప్పటికీ వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నాం. నకిలీ మద్యం సేవించి ఇప్పటివరకు 14 మంది మరణించారు. ప్రభుత్వం సాధ్యమైనంత వరకు సహాయం అందిస్తోంది. ఈ మరణాల సంఖ్య పెరగకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాం. నకిలీ మద్యాన్ని పంపిణీ చేసిన వ్యాపారస్థుల్ని అదుపులోకి తీసుకున్నాం. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది' అని అన్నారు.



# సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలు విడుదల

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) 10వ తరగతి ఫలితాలు మంగళవారం మధ్యాహ్నం విడుదలయ్యాయి. ఫలితాల వివరాలను సీబీఎస్ఈ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. 93.66 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గతేడాది కంటే ఇది 0.06 శాతం ఎక్కువ. 2024లో 93.60 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలురు కంటే బాలికలు 2.37 శాతం ఎక్కువ మంది పాసయ్యారు. బాలికలు 95%, బాలురు 92.63% ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 18 వరకు జరిగిన 10వ తరగతి పరీక్షలకు దేశవ్యాప్తంగా 2371939 మంది విద్యార్థులు హాజరుకాగా, 2221636 మంది ఉత్తీర్ణులయ్యారు. 99.79 శాతం ఉత్తీర్ణతతో త్రివేంద్రం టాప్‌లో నిలిచింది. విజయవాడ రీజియన్‌లో కూడా 99.79 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బెంగళూరు 98.90%, చెన్నై 98.71, పుణే 96.54 శాతం ఉత్తీర్ణత శాతంతో టాప్5లో ఉన్నాయి. జవహర్ నవోదయ విద్యాలయ 99.49%, కేంద్రీయ విద్యాలయ 99.45%, ఇండిపెండెంట్ స్కూల్స్ 94.17%, సంభోటా టిబెటన్ స్కూల్స్ సొసైటీ 91.53%, ప్రభుత్వ పాఠశాలలు 89.26%, గవర్నమెంట్ ఎయిడెడ్ స్కూల్స్ 83.94%, ఉత్తీర్ణత సాధించాయని సీబీఎస్ఈ ప్రకటించింది.

# నాటి భారత్-పాక్ యుద్ధం

## ఆ 300 మంది మహిళలు 72 గంటల్లోనే..!

**ఆపరేషన్ సిందూర్‌లో ఎయిర్‌ఫోర్స్ కీలక పాత్రపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ రోజు ప్రధాని మోదీ పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లి..ఎయిర్ ఫోర్స్ సిబ్బందితో ముచ్చటించి వారిని అభినందించారు. అలాగే పాక్‌కు ఇండియా ఎయిర్‌ఫోర్స్ సత్తా చూపించారంటూ ప్రశంసలు కురిపించారు కూడా. ఈ నేపథ్యంలో 1971 ఇండియా-పాక్ యుద్ధంలో ధ్వంసమైన భుజ్ వైమానిక దళ స్థావరాన్ని గంటల వ్యవధిలో పునర్నిర్మించి.. పాక్ దాడులను తిప్పిగొట్టిన గాథ గురించి తెలుసుకుందామా..!.**



1971 ఇండియాపాక్ యుద్ధంలో..డిసెంబర్‌లో ఒక రాత్రి గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరంపై 14 ప్రాణాంతకమైన నాపామ్ బాంబులను జారవిడిచి కల్లోలం సృష్టించింది. ఆబాంబుల ధాటికి భుజ్ రన్‌వే ధ్వంసమైపోయింది. దాంతో భారత్ యుద్ధ విమానాలు ఎగరలేని పరిస్థితి ఎదురైంది. మరోవైపు యుద్ధ కొనసాగుతోంది. ఈ విపత్కర పరిస్థితిలో వైమానికి దళాలకు ఏం చేయాలో పాలిపోలేదు. అదీగాక ఆ స్థావరంపై కేవలం రెండు వారాల్లోనే 35 సార్లకు పైగా బాంబు దాడులు జరిగాయి. మరోవైపు పాక్ శత్రు మూకలు ఆస్థావరాన్ని ఆక్రమించుకునేంత చేరువలో ఉన్నారు. చెప్పాలంటే..రన్‌వే లేకపోతే మొత్తం భారతవైమానిక రక్షణ వ్యవస్థ నేలమట్టం అయినట్లేనని పేర్కొనచ్చు. అలాగే అక్కడ ఉన్న సైన్యం, ఇంజనీర్లు కూడా తక్కువే మందే. సరిగ్గా అప్పుడే భుజ్ ఎయిర్‌బేస్‌కు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న స్క్వాడ్రన్ లీడర్ విజయ్ కార్నిక్ మెరుపులాంటి ఆలోచన తట్టింది. అది ఫలిస్తుందా లేదా అన్న అనుమానం వ్యక్తం చేసే వ్యవధిలేని సంకటస్థితి. పైగా ప్రతి సెకను అత్యంత అమూల్యమైనది. దాంతో ఆయన సమీపంలోని మాదాపూర్ గ్రామంలోని మహిళలను సాయం తీసుకున్నారు. మొత్తం 300 మంది మహిళలు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. వారిలో తల్లులు, కుమార్తెలు, వితంతువులు కూడా ఉన్నారు.

**ఆకుపచ్చ చీరలే ఎందుకంటే..**

వారంతా శత్రు విమానాలకు కనపడకుండా ఆకుపచ్చ చీరలు ధరించి రన్‌వే నిర్మాణంకు పూనుకున్నారు. బరువైన రాళ్లను, సిమెంట్ బకెట్లను మోసుకెళ్లారు. చేతులతో మెర్టార్ కలిపారు. తమ ఇంటిని నిర్మించినంత శ్రద్ధతో రన్‌వేని తిరిగి నిర్మించారు. అయితే వైమానిక దాడి సైరన్లు మోగినప్పుడల్లా పొదల్లోకి వెళ్లి దాక్కునేవాళ్లు. ఆ ఆకుపచ్చని వస్త్రం ప్రకృతిలో కలిసిపోవడానికి ఉపయోగపడుతుందని..ఆ వస్త్రం ధరించే ఈ పనికి పూనుకున్నట్లు సమాచారం. ఆ మహిళలంతా ఆకలి, భయం, నిద్రలేని రాత్రులతో ఆహర్నిశలు కష్టపడ్డారు.



# ప్రభాస్ స్పిరిట్..

## ఆ హీరోయిన్‌కు ఏకంగా రూ.20 కోట్లా!

రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం స్పిరిట్. యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్రంలో ప్రభాస్ తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించనున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్, ఆలియా భట్, రష్మికా మందన్నా సహా పలువురు తారల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఇంకా ఎవరూ ఫైనలేజ్ కాలేదు. అయితే తాజాగా వీరు కాకుండా మరో హీరోయిన్ పేరు నెట్టింట వైరలవుతోంది. బాలీవుడ్ భామ దీపికా పదుకొణెను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అయితే స్పిరిట్ కోసం భారీగా రెమ్యునరేషన్ తీసుకోనుందని టాక్ వినిపిస్తోంది. అధికారికంగా ధృవీకరించనప్పటికీ ఈ మూవీకి దాదాపు రూ.20 కోట్ల పారితోషికం తీసుకునే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా దీపికా రికార్డ్ క్రియేట్ చేయనుంది. కాగా..ఇప్పటికే దీపికా కల్కి 2898 ఏడీ మూవీలో కనిపించారు. గతంలో ప్రియాంక చోప్రా, అలియా భట్ కూడా భారీ పారితోషికం తీసుకోబోతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ ఫుల్ యాక్షన్‌ప్యాక్డ్ కథగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ ఏడాదిలోనే 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను టీ సిరీస్ భూషణ్ కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా (సందీప్‌రెడ్డి వంగా సోదరుడు) భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై నిర్మించనున్నారు . వచ్చే ఏడాది చివర్లో స్పిరిట్లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

## ఐపీఎల్‌లో నాకిష్టమైన జట్టు ఇదే: మీనాక్షీ

పంజాబీ బ్యూటీ మీనాక్షీ చౌదరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని చెప్పొచ్చు. ఈమె సినిమాలతో పాటు రీసెంట్‌గా వైద్య విద్యను పూర్తి చేశారు. అదే విధంగా సిమ్మింగ్, బాడ్మింటన్ క్రీడాకారిణి కూడా. అంత కంటే పలు అందాల పోటీల్లో పాల్గొని రన్నర్‌గా నిలిచారు. చివరికి నటిగా స్థిరపడింది. తొలుత నటిగా బాలీవుడ్‌లో రంగప్రవేశం చేసినా, ఆ తరువాత తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. అలా 2020లో ఇచ్చట వాహనాలు నిలుపరాదు అనే చిత్రంలో నటించి గుర్తింపు పొందారు. అయితే హిట్ ది సెకండ్ కేస్ చిత్రం ఈ బ్యూటీకి తొలి విజయానందాన్నిచ్చింది. అంతే కోలీవుడ్ నుంచి కాలింగ్ వచ్చింది. అక్కడ విజయ్ ఆంటోనితో కలిసి కొలై చిత్రంలో నటించారు. అది ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, విజయ్‌కి జంటగా గోట్ చిత్రంలో నటించి బాగా పాపులర్ అయ్యారు. దుల్కర్ సల్మాన్‌కు జంటగా లక్కీభాస్కర్ చిత్రంలో నటించి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు తెలుగులో సక్సెస్ బాటలో పయనిస్తున్నారు. తాజాగా ఈ అమ్మడి బాలీవుడ్ ఎంట్రీ షురూ అయ్యింది. ఇంతకు ముందు స్త్రీ, మిమీ తదితర హిట్ చిత్రాలను నిర్మించిన దినేశ్ విజయ్ తాజాగా నిర్మిస్తున్న చిత్రంలో మీనాక్షి నాయకిగా నటించనున్నట్లు సమాచారం.



# గురి తప్పదు తమ్ముడు

నితిన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలకపాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పై 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం జూలై 4న రిలీజ్ కానుంది. కాగా ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ 'మూడ్ ఆఫ్ తమ్ముడు' అంటూ సోమవారం ఓ వీడియో విడుదల చేశారు మేకర్స్. రత్న అనేపాత్రలో సప్తమి గౌడ, చిత్రగా వర్ష బొల్లమ్మ, ఝాన్సీ కిరణ్మయిగా లయ, గుత్తిపాత్రలో స్వసిక విజయన్, అగర్వాల్‌గా సౌరభ్ సచ్‌దేవ్ కనిపించబోతున్నారు. 'మూడ్ ఆఫ్ తమ్ముడు' వీడియో చివర్లో నితిన్ ఎంట్రీ, బాణం వదిలిన తీరు ఆసక్తిగా ఉంది. "నితిన్, 'దిల్' రాజు, శిరీష్ కాంబినేషన్‌లో 'దిల్, శ్రీనివాస కళ్యాణం' సినిమాలొచ్చాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో శ్రీరామ్ వేణు 'ఎంసీఏ, వకీల్ సాబ్' వంటి చిత్రాలు తీశారు. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'తమ్ముడు' సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది'' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమేరా: కేవీ గుహన్, సంగీతం: అజనీష్ లోకనాథ్.


# క్రీడా వార్తలు | SPORTS NEWS

# CA: ఇష్టం లేకపోతే వెళ్లొద్దులే!

ఐపీఎల్2025 (IPL 2025) వాయిదా పడటంతో స్వదేశం చేరిన ఆస్ట్రేలియా క్రికెటర్లకు ఆ దేశ క్రికెట్ బోర్డు అండగా నిలుస్తోంది. ఇష్టమైతేనే లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు వెళ్లాలని.. లేదంటే ఇక్కడే ఉండిపోవచ్చని క్రికెట్ ఆస్ట్రేలియా ( CA) సూచించిందని ఆ దేశ మీడియా కథనం వెలువరించింది. కాగా భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్2025ని వారం పాటు వాయిదా వేస్తున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వివిధ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించిన ఆస్ట్రేలియన్ క్రికెటర్లంతా లీగ్ వాయిదా పడగానే స్వదేశానికి వెళ్లిపోయారు.

### వారు మాత్రం ఇక్కడే

కోచింగ్ స్టాఫ్‌లో ఉన్న రికీ పాంటింగ్, బ్రాడ్ హాడిన్ తదితరులు మాత్రం భారత్‌లోనే ఉండిపోయారు. ప్రస్తుతం భారత్, పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో ఈనెల 17 నుంచి తిరిగి ఐపీఎల్‌ను ప్రారంభించాలని బీసీసీఐ తాజాగా నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా విదేశీ క్రికెటర్లకు పిలిపించుకొని సిద్ధంగా ఉండాలని బోర్డు ఇదివరకే ఫ్రాంచైజీలకు తెలిపింది. అయితే ఆటగాళ్లంతా ఐపీఎల్ కోసం వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలిసింది. ఈ నేపథ్యంలో సీఏ వారికి అండగా నిలవాలనుకుంటుందని 'సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్' పత్రిక తమ కథనంలో పేర్కొంది. దాయాది దేశాల మధ్య నెలకొన్న యుద్ధవాతావరణ పరిస్థితులతో తమ ఆటగాళ్లంతా భయాందోళనకు గురయ్యారని అలాంటపుడు మళ్లీ ఐపీఎల్ కోసం వెళ్లమని క్రికెట్ ఆస్ట్రేలియా చెప్పబోదని ఆ కథనంలో రాసింది.



ఐపీఎల్-2025లో వివిధ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆస్ట్రేలియా ఆటగాళ్లు

- సన్‌రైజర్స్ హైదరాబాద్: ప్యాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్, ఆడం జంపా (గాయం కారణంగా ఇప్పటికే దూరం)
- రాయల్ చాలెంజర్స్ బెంగళూరు: జోష్ హాజిల్‌వుడ్, టిమ్ డేవిడ్
- పంజాబ్ కింగ్స్: మార్కస్ స్టొయినిస్, గ్లెన్ మాక్స్‌వెల్ (రూల్డ్ అవుట్), మిచ్ ఓవెన్ (ఇంకా జట్టుతో చేరలేదు), జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హార్డీ, జేవియర్ బార్ట్‌లెట్
- లక్నో సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్
- కోల్‌కతా నైట్ రైడర్స్: స్పెన్సర్ జాన్సన్
- ఢిల్లీ క్యాపిటల్స్: మిచెల్ స్టార్క్, జేక్ ఫ్రేజర్‌మెగర్క్
- చెన్నై సూపర్ కింగ్స్: నాథన్ ఎల్లిస్.

## ఫైనల్‌కు సిద్ధమయ్యే క్రమంలోనే?

నిజానికి తమ ఆటగాళ్లకు మే 25తో ముగిసే ఐపీఎల్ షెడ్యూల్ వరకే ఆడేందుకు సీఏ అనుమతిచ్చింది. ఇప్పుడు గనక వారు మళ్లీ వెళ్లాలంటే సీఏ నుంచి మరోసారి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) తీసుకోవాల్సి ఉంటుందని ఆ పత్రిక వెల్లడించింది. పైకి భయం అంటూ కారణాలు చెబుతున్నా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు సిద్ధమయ్యే క్రమంలోనే ఆసీస్ క్రికెటర్లు ఐపీఎల్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఫ్రాంచైజీలు ఎలా స్పందిస్తాయో చూడాల్సి ఉంది.



# ఐపీఎల్ 2025 రీ షెడ్యూల్..

## దారుణంగా నష్టపోనున్న ఆర్సీబీ

భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం కారణంగా ఐపీఎల్ 2025 వారం రోజులు వాయిదా పడిన విషయం తెలిసిందే. రెండు రోజుల కిందట ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఐపీఎల్ పునఃప్రారంభానికి లైన్ క్లియర్ అయ్యింది. మే 8న రద్దైన ఐపీఎల్ 2025, మే 17 నుంచి పునఃప్రారంభం కానుంది. మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్‌ను బీసీసీఐ నిన్న రాత్రి ప్రకటించింది. మే 8న 10 ఓవర్ల పాటు సాగి రద్దైన ఢిల్లీ, పంజాబ్ మ్యాచ్ ఈ నెల 24న మొదటి నుంచి నిర్వహించనున్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌కు నిన్న ప్రకటించిన రీ షెడ్యూల్‌కు చాలా తేడాలున్నాయి. వేదికలు చాలా వరకు మారాయి. ప్లే ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల వేదికలు ఖరారు కావాల్సి ఉంది. క్యాష్ రిచ్ లీగ్ జూన్ 3న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది.

ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2025 వాయిదా పడటం ప్లే ఆఫ్స్‌కు అతి చేరువలో ఉన్న ఆర్సీబీని దారుణంగా దెబ్బకొట్టింది. ఆ జట్టులోని చాలా మంది ఆటగాళ్లు జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉండటం, గాయాల బారిన పడటంతో జట్టును వీడనున్నారు. ఐపీఎల్ వాయిదాకు ముందే ఆ జట్టు కెప్టెన్ రజత్ పాటిదార్ గాయపడ్డారు. పాటిదార్ ఐపీఎల్ పునః ప్రారంభం తర్వాత కూడా కొన్ని మ్యాచ్‌లు మిస్ అవుతాడు. పాటిదార్ స్థానంలో కొన్ని మ్యాచ్‌లకు విరాట్ కోహ్లి లేదా జితేశ్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. రీ షెడ్యూల్‌లో ఆర్సీబీ ఆడబోయే మ్యాచ్‌లకు ఇంగ్లండ్, వెస్టిండీస్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాకు చెందిన ఆటగాళ్లు అందుబాటులో ఉండకపోవచ్చు. ఐపీఎల్ పూర్తికాక ముందే (మే 29) ఇంగ్లండ్, వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ మొదలవుతుంది. ఐపీఎల్ పూర్తైన వారం రోజులకే (జూన్ 11) ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ మొదలవుతుంది. ఈ నేపథ్యంలో నాలుగు జట్లకు చెందిన ఆటగాళ్లు ఆర్సీబీ ఆడబోయే తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు.

**ఆర్సీబీ జట్టులో ఇంగ్లండ్ ఆటగాళ్లు: ఫిల్ సాల్ట్, లియామ్ లివింగ్‌స్టోన్, జేకబ్ బేతెల్**

వెస్టిండీస్ ఆటగాళ్లు: రొమారియో షెపర్డ్ మరోవైపు ఆస్ట్రేలియా ఆటగాళ్లకు ఐపీఎల్ ఫైనల్ తర్వాత వారం రోజుల సమయమున్నా (డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం).. ఆ దేశ క్రికెట్ బోర్డు ఐపీఎల్ ఆడటం ఆటగాళ్ల చాయిస్‌కే వదిలిపెట్టింది. దీంతో ఆ దేశ టెస్ట్ జట్టులో కీలక సభ్యుడైన జోష్ హాజిల్‌వుడ్ తదుపరి ఐపీఎల్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం దాదాపు అసాధ్యమేనని తెలుస్తుంది. హాజిల్‌వుడ్ పోతే ఎంగిడి ఉన్నాడులే అనుకుంటే అతను కూడా డబ్ల్యూటీసీ ఫైనల్స్‌నే తన మొదటి ఛాయిస్‌గా ఎంచుకోవచ్చు. ఈ లెక్కన చూస్తే ఆర్సీబీలో టిమ్ డేవిడ్ మినహా ఒక్క విదేశీ ఆటగాడు కూడా మిగిలే అవకాశం లేదు. శ్రీలంక పేసర్ నువాన్ తుషార ఉన్నా అతను ఏ మేరకు అందుబాటులో ఉంటాడో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. మొత్తంగా చూస్తే, ప్రస్తుత సీజన్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఆర్సీబీని ఐపీఎల్ వాయిదా పడటం దారుణంగా దెబ్బకొట్టింది. ఆ జట్టు తదుపరి మ్యాచ్‌ల్లో కీలక ఆటగాళ్లు అందుబాటులో ఉండకపోతే లయ తప్పే ప్రమాదముంది. ఈ సీజన్‌పై ఆ జట్టు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి, ఆ ఫ్రాంచైజీ అభిమానులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ సాలా కప్ నమ్మదే అని ఆర్సీబీ అభిమానులు ఇప్పుడిప్పుడే నమ్మడం మొదలుపెట్టారు. ఈ లోపే భారత్, పాక్ మధ్య యుద్ధం మొదలై ఆర్సీబీ గెలుపు జోష్‌ను దెబ్బకొట్టింది. మరి, ఉన్న వనరులతో ఆర్సీబీ ముమ్ముందు మ్యాచ్‌ల్లో ఏమేరకు రాణిస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com